# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్

23-6-2026

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:16

సంచిక: 93

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## తమిళనాడులో విజయ్ మేనియా!

### రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా పుట్టినరోజు వేడుకలు

### విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు



**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** 0తమిళనాడు వ్యాప్తంగా సీఎం విజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. టీవీకే పార్టీ శ్రేణులు వినూత్నంగా వేడుకలు జరుపుకున్నాయి. తమిళనాడు రాజకీయాల్లో ఐదు దశాబ్దాల ద్రవిడ పార్టీల ఆధిపత్యానికి గండి కొట్టారు విజయ్. రాష్ట్రానికి 9వ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ చారిత్రాత్మక విజయం పార్టీ శ్రేణుల్లో

3లో



2లో

## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు పూర్తి సహకారం

### దేవరకద్ర డిఆర్ఎస్ ప్రాజెక్ట్ సత్వరం చేపట్టాలి

### కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌తో సిఎం రేవంత్ భేటీ

### రక్షణ భూములు కేటాయించినందుకు కృతజ్ఞతలు

ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి రాష్ట్రం అన్ని విధాలా సహకారం అందిస్తుందని సిఎం రేంవత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సంబంధించి తమ ప్రభుత్వం భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయింపు వంటి అంశాల్లో పూర్తి సహకారం అందిస్తామని కేంద్రమంత్రికి రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో సోమవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు రాజ్‌నాథ్ సింగ్‌కు.. సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశం కావడంతో

# కవిత సెల్ఫ్ గోల్!




### అదే పనిగా పవన్ కళ్యాణ్ పై విమర్శలు

### కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ కాదని.. జనసేన పై గురి

### వికటిస్తుందంటున్న విశ్లేషకులు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** ఇదిగో వస్తున్నా అంటూ తెలంగాణలో కొత్త పార్టీని ఏర్పాటు చేశారు కల్వకుంట్ల కవిత. వస్తూనే గట్టిగా సౌండ్ చేశారు. జాతీయ పార్టీలుగా ఉన్న కాంగ్రెస్, బిజెపితో పాటు భారత రాష్ట్ర సమితిని ఆమె టార్గెట్ చేసుకుంటారని అంతా అంచనా వేశారు. కానీ ఆమె అంచనాలను తగ్గించుకుంటూ ఇప్పుడు తెలంగాణలో జనసేన ను టార్గెట్ చేయడం హాట్ టాపిక్ అవుతోంది. అంతంతమాత్రంగా ఉన్న జనసేన ను ఆమె టార్గెట్ చేయడం ఏంటి అనేది ఇప్పుడు ప్రశ్న. అసలు పవన్ అంటే ఆమెకు ఎందుకు భయం? జనసేన ను మాత్రమే ఎందుకు టార్గెట్ చేస్తున్నారు అనే చర్చ ప్రారంభమైంది. ఆమె రాజకీయం అంతే దూకుడుగా ముందుకు వెళ్లి.. అదే స్థాయిలో కిందకు రావడానికి ఎక్కువమంది ఎత్తిచూపుతున్నారు.

2లో



## మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ!

### 25న ఒకే వేదికపై

### ఏపీ,తెలంగాణ, కర్ణాటక సీఎంలు

### తుంగభద్ర నూతన గేట్ల ప్రారంభోత్సవం

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** దక్షిణాది రాష్ట్రాల్లో భిన్నమైన ప్రభుత్వాలు ఉన్నాయి. కానీ పాలకుల మధ్య గట్టి సంబంధాలు నడుస్తున్నాయి. ఈ తరుణంలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి తో పాటు కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఒకే వేదికపై పాలుపంచుకోనున్నారు. అందుకు వేదిక కానుంది మునీరాబాద్ కొప్పల్. ఈనెల 25న తుంగభద్ర డ్యామ్ నూతన గేట్ల ప్రారంభోత్సవానికి ఈ ముగ్గురు ముఖ్యమంత్రులు హాజరవుతుండడం

2లో



## ఓట్, సీట్ చోరీలో బిజెపి నిమగ్నం

### సర్ ప్రక్రియ ఓట్ల తొలగింపుకే ప్రాధాన్యం

### ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్‌కు వంద ఖాయం

### బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణలో టీపీసీసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

2లో

## కిషన్ రెడ్డి చతురత!

### మెట్రో రైల్ ప్రాజెక్టు పై చర్చించేందుకు రైల్వే శాఖ మంత్రి అపాయింట్మెంట్

### సీఎం రేవంత్‌తో కలిసి కలవనున్న కేంద్రమంత్రి

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** గత కొద్దిరోజులుగా తెలంగాణ రాజకీయాల్లో హైదరాబాద్ మెట్రో అంశం కుదిపేస్తున్న సంగతి తెలిసిందే.



2లో



## పోలీస్ స్టేషన్లో దువ్వాడ శ్రీను.. బయట మాధురి!

### శ్రీకాకుళం జిల్లాలో జంట హల్ చల్

### సోషల్ మీడియాలో పెద్ద ప్రచారం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో :** దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి జంట ఏదో ఒక రూపంలో హల్చల్ చేస్తుంటారు. ఈసారి సొంత జిల్లా శ్రీకాకుళంలో ఈ జంట మరోసారి హైలెట్ గా నిలిచింది. డిప్యూటీ సీఎం పవన్ పై వ్యక్తిగత కామెంట్ల నేపథ్యంలో పోలీసులు ఇచ్చిన నోటీసుతో విచారణకు హాజరయ్యారు దువ్వాడ శ్రీనివాస్.


## తెలంగాణ కొత్త సిఎస్ ఎవరు?

### రేసులో ఇద్దరు సీనియర్ ఐఏఎస్ అధికారులు

### తుది నిర్ణయం తీసుకోనున్న సీఎం రేవంత్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలంగాణ కొత్త సిఎస్ ఎవరు? ప్రస్తుత సీఎస్ పదవీకాలం మరో 9 రోజుల్లో ముగియనుంది. గత పది నెలలుగా పదవీకాలం కొనసాగింపు పై వస్తున్నారు సి.ఎస్ రామకృష్ణారావు. ఈసారి ఆయన పదవీ విరమణ ఖాయమని తెలుస్తోంది.

2లో



## వైసీపీకి షాక్!

### టిడిపిలోకి మాజీమంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి

### ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో మారనున్న రాజకీయాలు

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:**

వైసీపీకి త్వరలో షాక్ తగలనుంది అని ప్రచారం నడుస్తోంది. ఆ పార్టీకి మాజీమంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి గుడ్ బై చెబుతారన్న టాక్ నడుస్తోంది. గత కొంతకాలంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా





# వైసీపీకి షాక్!

(మొదటి పేజీ తరువాయి)

ఉంటూ వస్తున్నారు మహీధర్ రెడ్డి. మొన్నటి ఎన్నికల్లో కందుకూరు నియోజకవర్గంలో మహీధర్ రెడ్డిని పక్కన పెట్టారు జగన్మోహన్ రెడ్డి. అప్పటినుంచి అసంతృప్తితో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్న ఆయన తెలుగుదేశం పార్టీలో చేరాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. పొలిటికల్ వర్గాల్లో ఒక ప్రచారం సాగుతోంది. అదే జరిగితే నెల్లూరు, ప్రకాశం జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలినట్లే.

**మంచి నేపథ్యం..**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మానుగుంట కుటుంబానికి ప్రత్యేక రాజకీయ చరిత్ర ఉంది. మానుగుంట ఆదినారాయణ రెడ్డి సుదీర్ఘకాలం రాజకీయాలు చేస్తూ వచ్చారు. ఆయన వారసుడిగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు మహీధర్ రెడ్డి. 1989లో తొలిసారిగా కందుకూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. 1994లో కాంగ్రెస్ పార్టీ టికెట్ నిరాకరించడంతో ఇండిపెండెంట్గా పోటీ చేసి ఓడిపోయారు. 1999లో కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోకి దిగారు కానీ ఫలితం లేకపోయింది. 2004, 2009 ఎన్నికల్లో మాత్రం గెలిచారు. కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో కీలకమైన మున్సిపల్ శాఖ మంత్రిగా వ్యవహరించారు. 2014 ఎన్నికల్లో దూరంగా ఉన్నారు. 2019లో వైసీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. మొన్నటి ఎన్నికల్లో సీనియర్ గా ఉన్న మహీధర్ రెడ్డిని పక్కన పెట్టి కొత్త అభ్యర్థికి అవకాశం ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. అప్పటినుంచి బాధగానే పార్టీలో కొనసాగుతున్నారు. ఇప్పుడు టిడిపిలో చేరేందుకు దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.



**పార్టీ నిర్ణయంతో మనస్థాపం..**

వైసిపి హయాంలో జిల్లా విభజన జరిగిన సంగతి తెలిసిందే. ప్రకాశం జిల్లాలో ఉన్న కందుకూరు నియోజకవర్గం నెల్లూరులో చేర్చారు. నెల్లూరు జిల్లా నాయకుడుగానే మహీధర్ రెడ్డి కొనసాగుతూ వచ్చారు. అయితే వైసిపి ఓడిపోవడం, సీనియర్ గా ఉన్న తనను జగన్మోహన్ రెడ్డి అవమానించడాన్ని ఆయన తట్టుకోలేకపోతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగడం శ్రేయస్కరం కాదని భావిస్తున్నారు. అందుకే వైసీపీని వీడి టిడిపిలో చేరాలని భావిస్తున్నారు. ఇటీవల వరుసగా అనుచరులతోపాటు అభిమానులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. వారంతా టిడిపిలో చేరితేనే మంచిది అని సూచిస్తున్నారని తెలుస్తోంది. త్వరలో మహీధర్ రెడ్డి టిడిపిలో చేరడం ఖాయమన్న ప్రచారం పొలిటికల్ వర్గాల్లో నడుస్తోంది. అదే జరిగితే ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు జిల్లాలో వైసీపీకి షాక్ తగిలినట్టే.

# కిషన్ రెడ్డి చతురత!

ఒక రాజకీయ రగడ నడుస్తూ వచ్చింది. అయితే మెట్రో రైలు రెండో దశ నిధుల సేకరణకు సంబంధించి ఒక ముందడుగు పడింది. సీఎం రేవంత్ విసిరిన పొలిటికల్ సవాల్ ను అంతే హుందాగా స్వీకరించారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఒక కొత్త దౌత్యాన్ని ప్రదర్శించారు. మెట్రో నిధుల అడ్డంకులను తొలగించడం కోసం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో సమావేశం ఏర్పాటు చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి కోరారు. దీనికి స్పందించిన కిషన్ రెడ్డి అత్యంత వేగంగా అపాయింట్మెంట్ ను ఖరారు చేయించారు. కేవలం అపాయింట్మెంట్ తో సరిపెట్టకుండా.. ఢిల్లీలో జరగబోయే ఈ అత్యంత కీలక సమావేశానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్వయంగా హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నారు.

**పరస్పర విమర్శలు..:** తెలంగాణకు సంబంధించిన ఒక మెగా ప్రాజెక్టుగా.. మెట్రో రైల్ ప్రాజెక్టు ఉంది. కానీ సాంకేతిక, ఆర్థికపరమైన లోపాలు అడ్డంకిగా మారాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ వర్సెస్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నట్టు పరిస్థితి మారింది. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రాజెక్టులు తీసుకురావడంలో కిషన్ రెడ్డి విఫలమయ్యారని సీఎం రేవంత్ ఆరోపించారు. సీఎంగా రేవంత్ కు క్రెడిట్ దక్కకూడదు అని కేంద్ర ప్రభుత్వంతో పనులు జరగకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి చర్చించేందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అపాయింట్మెంట్ తీసుకున్నారు. సీఎం రేవంత్ తో కలిసి కీలక భేటీలో పాలుపంచుకోనున్నారు.

**ఆహ్వానించదగ్గ పరిణామం..:** తాజా పరిణామం మాత్రం తెలంగాణ రాజకీయాల్లో ఆహ్వానించదగ్గది. కిషన్ రెడ్డి ప్రదర్శించిన ఈ రాజకీయ పరిణితి మాత్రం అందరి ప్రశంసలు అందుకుంటుంది. రాజకీయంగా విమర్శలు ఎన్ని ఉన్నా.. అభివృద్ధి విషయానికి వచ్చేసరికి పంతాలకు పోకుండా సీఎం అభ్యర్థనను.. మన్నించి వెంటనే రంగంలోకి దిగడం కిషన్ రెడ్డి మార్క్ పాజిటివ్ పాలిటిక్స్ కు నిదర్శనంగా నిలుస్తోంది. గత కొన్ని రోజులుగా సీఎం రేవంత్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లపై గట్టి ఫైట్ కొనసాగుతూ వచ్చింది. దానికి ఎండ్ కార్డు చెప్పేశారు కిషన్ రెడ్డి. మూసీ నది ప్రక్షాళనలో భాగంగా.. కేంద్ర రక్షణ దళానికి చెందిన భూములకు సంబంధించిన అనుమతులు వచ్చిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సీఎం రేవంత్ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ కు కృతజ్ఞతలు తెలిపారు. కానీ కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని మాత్రం ప్రస్తావించలేదు. ఇప్పుడు కిషన్ రెడ్డి రైల్వే శాఖ మంత్రితో అపాయింట్మెంట్ ఇవ్వడంతో సీఎం రేవంత్ ఎలా స్పందిస్తారో చూడాలి.

# మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ!

విశేషం. ఏపీ తో పాటు కర్ణాటక కు కీలక సాగునీటి ప్రాజెక్టుగా తుంగభద్ర జలాశయం ఉంది. గత ఏడాది జరిగిన ఒక ఊహించని ప్రమాదం నుంచి పాటలు నేర్చుకున్నాయి ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు. కేవలం ఒక్క సీజన్ వ్యవధిలోనే డ్యాం కు ఉన్న మొత్తం 33 క్రస్ట్ గేట్లను అత్యంత విజయవంతంగా మార్చగలిగారు.

**ఆహ్వానించిన కర్ణాటక బృందం..:** తుంగభద్ర నూతన గేట్ల ప్రారంభోత్సవానికి ఈ ముగ్గురు ముఖ్యమంత్రిలు హాజరుకానున్నారు. ఏపీ సీఎం చంద్రబాబును ఆహ్వానించేందుకు కర్ణాటక ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం సోమవారం ఏపీ సచివాలయానికి వచ్చింది. ఈనెల 25న జరగబోయే భారీ నూతన గేట్ల ప్రారంభోత్సవ వేడుకలకు కేంద్ర జల శక్తి మంత్రి సి ఆర్ పాటిల్ తో పాటు కర్ణాటక సీఎం డీకే శివకుమార్, ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతారు. కర్ణాటక అధికారుల బృందం ఏపీ సచివాలయానికి వచ్చి ప్రత్యేకంగా ఆహ్వానించింది. ఈ 33 కొత్త గేట్ల ఏర్పాటుతో రాయలసీమలోని కర్నూలు, అనంతపురం, కడప జిల్లాలోని సుమారు 7.20 లక్షల ఎకరాల ఆయకట్టుకు శాశ్వత సాగునీటి భద్రత లభించనుంది.

**కొట్టుకుపోయిన గేట్లు..:** గత ఏడాది ఆగస్టు పదిన అర్ధరాత్రి తుంగభద్ర డ్యాం 19వ నెంబర్ గేటు చైన్ లింకు తెగిపోయింది. వరద ఉధృతికి కొట్టుకుపోయింది. దీంతో జలాశయంలోని దాదాపు 35 వేల క్యూసెక్కుల నీరు వృధాగా పోవడంతో రాయలసీమ, కర్ణాటక రైతాంగంలో తీవ్ర ఆందోళన వ్యక్తం అయింది. అక్లిష్ట సమయంలో ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నేతృత్వంలో.. నిపుణుడు కన్నయ్య నాయుడు బృందం యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక స్టాప్ లాక్ గేటును అమర్చారు. దాదాపు 80 టీఎంసీల నీటిని కాపాడగలిగారు. అయితే దాదాపు ఏడు దశాబ్దాల కాలపరిమితి అయిన గేట్లు కావడంతో... వాటి స్థానంలో 33 గేట్లను మార్చాలని తుంగభద్ర బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. అహ్మదాబాద్ కు చెందిన హార్డ్వేర్ టూర్స్ అండ్ మిషనరీ ప్రాజెక్టు లిమిటెడ్ సంస్థకు సుమారు 50 కోట్ల కాంట్రాక్టు అప్పగించారు. గత ఏడాది డిసెంబర్ 24న పనులు ప్రారంభం అయ్యాయి. 123 రోజుల రికార్డు కాలంలో పనులు పూర్తి చేశారు. ఇప్పుడు వీటి ప్రారంభోత్సవానికి మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు.

# పోలీస్ స్టేషన్లో దువ్వాడ శ్రీను.. బయట మాధురి!

గతంలో పవన్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను హిరమండలం పోలీస్ స్టేషన్లో దువ్వాడ శ్రీనివాస్ పై ఫిర్యాదు అందింది. దీంతో కొత్తూరు సీఐ నోటీసులు జారీ చేశారు. దీంతో ఈరోజు కొత్తూరు సర్కిల్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు దువ్వాడ శ్రీనివాస్. ఒకవైపు స్టేషన్లో దువ్వాడ శ్రీనివాస్ ను విచారిస్తుండగా.. బయట మాధురి హల్చల్ చేశారు. యూట్యూబ్ ఛానల్లు, మైకుల ముందు సినిమా రేంజ్ లో డైలాగులు చెప్పారు మాధురి. ఏకంగా ప్రధాన రహదారిపై బైఠాయించడంతో పోలీసులు కలుగజేసుకున్నారు. ఆమెతోపాటు అనుచరులను అదుపులో తీసుకున్నారు.

**పవన్ పై అనుచిత వ్యాఖ్యలు..:** కొద్దిరోజుల కిందట ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై దువ్వాడ శ్రీనివాస్ హాట్ కామెంట్స్ చేశారు. దీనిపై హిరమండలం పోలీస్ స్టేషన్లో ఒక కేసు నమోదయింది. నిన్ననే విచారణకు హాజరుకావాలని కొత్తూరు సీఐ నోటీసులు జారీ చేశారు. అయితే ఒకరోజు ఆలస్యంగా విచారణకు హాజరయ్యారు దువ్వాడ శ్రీనివాస్. ఒకవైపు ఆయన విచారణ కొనసాగుతుండగా మాధురి పోలీస్ స్టేషన్ గేటు వద్ద నిలబడి.. సోషల్ మీడియా ఛానల్ కెమెరాలను చూస్తూ భారీ డైలాగులు కొట్టారు. జిల్లాలో పోలీసులకు మరో క్రైమ్ దొరకలేదా? మా ఆయనే దొరికాడా? దువ్వాడ శ్రీనివాస్ కు ఏమైనా జరిగితే చూస్తూ ఊరుకోను.. మా ఆయనను ఇంతలా హింసిస్తున్న ఆనా కొడుకులను అసలు వదలను అంటూ ఉగ్రరూపం ప్రదర్శించారు. ఎప్పుడో పాత ఫిర్యాదును పట్టుకొని ఇప్పుడు విచారణకు రమ్మనడం వెనుక కక్ష సాధింపు ఉందంటూ ఆమె ఆరోపించారు.

**మాధురి హాట్ కామెంట్స్..:** మరోవైపు పవన్ కళ్యాణ్ విషయంలో మరోసారి నోరు జారారు మాధురి. పవన్ కళ్యాణ్ మా నేత జగన్మోహన్ రెడ్డిని తిట్టొచ్చు. కానీ మా శ్రీను మాత్రం పవన్ కళ్యాణ్ ను తిట్టకూడదా అంటూ సమానత్వ సూత్రాన్ని తెరపైకి తెచ్చారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. విచారణకు పిలిచిన తాము తగ్గేది లేదని తేల్చి చెప్పారు. అయితే దివ్వెల మాధురి వస్తుందని తెలిసి కొందరు.. ఆమె ఆహ్వానంతో మరికొందరు యూట్యూబర్లు అక్కడకు చేరుకున్నారు. దీంతో పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు పొలిటికల్ షూటింగ్ స్పాట్ ను తలపించాయి. ఒకవైపు దువ్వాడ శ్రీనివాస్ లోపల విచారణకు సహకరిస్తే... బయట మాధురి మాత్రం పెద్ద షో చేశారు. సోషల్ మీడియాలో పెద్ద ప్రచారకర్తగా మారిపోయారు మరోసారి దివ్వల మాధురి.

# ఆదిలాబాద్ ఎయిర్పోర్టుకు పూర్తి సహకారం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని కేంద్రమంత్రికి స్పష్టం చేశారు సీఎం. ఆదిలాబాద్లో రానున్న భారతీయ వాయుసేన ఎయిర్పోర్ట్ను భారీగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నివిధాలా సహకరిస్తామని వివరించారు. భారత వాయుసేన టెర్మినల్తో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించనున్న పౌర విమానయాన శాఖకు చెందిన టెర్మినల్ బిల్డింగ్తో పాటుగా కార్గో, ఎమ్ఆర్వో , హ్యాంగర్ సౌకర్యాలను పెద్దఎత్తున ఏర్పాటు చేసేలా సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. ఇటీవల పశ్చిమాసియాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎయిర్లైన్స్ తమ హ్యాంగర్స్ను ఏర్పాటు చేసుకోవడానికి అత్యంత అనుకూలమైన ఆదిలాబాద్ ఎయిర్పోర్ట్ను ఆ దిశగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర సమీపంలో డీఆర్డీవో/డీఆర్డీఎల్ ఎంచుకున్న ప్రదేశంలో వారికి సంబంధించిన కీలకమైన ప్రాజెక్ట్ను త్వరగా మంజూరు చేయాలని కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి విజ్ఞప్తి చేశారు. హస్తిన పర్యటనలో ఉన్న సీఎం రేవంత్రెడ్డి రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్తో భేటీ అయ్యారు. దాదాపు 20 నిమిషాల పాటు వివిధ అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణభూములు బదలాయించినందుకు రేవంత్రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశమైనందువల్ల ఆదిలాబాద్లో వాయుసేన విమానాశ్రయానికి సహకరిస్తామన్నారు.

# ఓట్, సీట్ చోరీలో బిజెపి నిమగ్నం

హనుమకొండ: సర్ పేరిట దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని.. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. హనుమకొండలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణా కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు పాల్గొని ప్రసంగించారు. నాడు ఓటును జోడించే కార్యక్రమం జరిగితే.. నేడు ఓటును తొలగించే కార్యక్రమం జరుగుతోందని ఆరోపించారు. బెంగాల్లో ఓట్ చోరీ చేసి అడ్డదారిన బీజేపీ గెలిచిందని దుయ్యబట్టారు. ఓట్లేకాదని.. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటును కూడా దొంగిలించారని విమర్శించారు. ఇక దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఎక్కడుందని ప్రశ్నించారు. ఓట్ల చోరీయే కాకుండా సీట్ల చోరీకి కూడా భాజపా పాల్పడుతోందని మహేశ్కుమార్ గౌడ్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ను కావాలనే తిరస్కరించారని ఆరోపించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎస్ఐఆర్పై నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమంలో మీనాక్షి నటరాజన్తో కలిసి మహేశ్కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లపాటు దోపిడీ చేసి ఇప్పుడు కేటీఆర్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ దోపిడీని ప్రజలు మరిచిపోయారనే భ్రమలో కేటీఆర్ ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ వంద సీట్లు గెలవడం ఖాయమని మహేశ్ కుమార్గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా సొంత ఎజెండాతో ముందుకెళ్తున్నారని.. అందుకే వాస్తవాలు చెప్పేందుకు ఇక్కడికి వచ్చామని మహేశ్ తెలిపారు. కేటీఆర్ ఏ ముఖం పెట్టుకుని తిరుగుతున్నారని నిలదీశారు. పదేళ్లలో జరిగిన దోపిడీ, అవినీతి, అక్రమాలు మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఆస్తుల కోసం చెల్లిని గెంటేసిన కేటీఆర్ ఇక ప్రజలకు ఏం న్యాయం చేస్తారన్నారు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటు విషయంలో బీఆర్ఎస్ తీరు బీజేపీకి బలం చేకూర్చేలా ఉందని వ్యాఖ్యానించారు. పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తిస్తున్నామని.. కాస్త ఆలస్యం కావడంలో తమ తప్పిదం ఉందన్నారు. తప్పకుండా అందరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణ కొత్త సిఎస్ ఎవరు?

దీంతో తదుపరి సిఎస్ ఎవరు అనేదానిపై పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. రేసులో మాత్రం సీనియర్ ఐఏఎస్ అధికారులు వికాస్ రాజ్, జియేశ్ రంజన్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఇంకా తొమ్మిది రోజుల గడువు ఉండడంతో.. ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అనివార్య పరిస్థితి తెలంగాణ ప్రభుత్వం పై ఉంది. అయితే కొత్త సిఎస్ నియామకంపై సెక్రటేరియట్ తో పాటు బ్యూరోక్రసీ వర్గాల్లో కూడా ఉత్కంఠ నెలకొంది.

**తొమ్మిది రోజుల్లో పదవీ విరమణ..**

ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు రామకృష్ణారావు. ఈనెల 30 తో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఇప్పుడు కొత్త బాస్ ఎవరు అనే దానిపై సర్కారు కసరత్తు ప్రారంభించింది. వాస్తవానికి 1991 బ్యాచ్కు చెందిన ఐఏఎస్ అధికారి రామకృష్ణారావు.. గత ఏడాది ఆగస్టులోనే పదవీ విరమణ చేయాల్సి ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వ కోరిక మేరకు కేంద్ర ప్రభుత్వం తొలిత ఏడు నెలలు.. తరువాత మూడు నెలలు చొప్పున మొత్తం పది నెలల పాటు పొడిగింపు ఇచ్చింది. అయితే ఈసారి పొడిగింపు కోసం ఎటువంటి ప్రతిపాదనలు పంపలేదు. దీంతో కొత్త ప్రధాన కార్యదర్శి ఎంపికకు కసరత్తు జరుగుతున్నట్లు అర్థం అవుతోంది.

**చాలామంది పోటీ..:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవి కోసం చాలామంది పోటీపడుతున్నారు. ప్రధానంగా 1992 బ్యాచ్ కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారులు.. ప్రస్తుతం స్పెషల్ చీఫ్ సెక్రటరీ హోదాలో ఉన్న వికాస్ రాజ్, జయేశ్ రంజన్ పేర్లను ప్రభుత్వం ప్రధానంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు 1990 బ్యాచ్కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి శశాంక్ గోయల్ ఈ యాడాది సెప్టెంబర్లో పదవీ విరమణ చేయనున్నారు. మరో సీనియర్ అధికారి అరవింద్ కుమార్ సస్పెన్షన్ లో ఉన్నారు. అందుకే రేవంత్ దృష్టి ఇప్పుడు వికాస్ రాజు తో పాటు రంజన్ పై పడినట్లు తెలుస్తోంది . ఇద్దరిలో ఒకరి పేరు కాయం చేస్తారని పార్క్ నడుస్తోంది.

**ఇద్దరిలో ఒకరు..:** ఒకవైపు రంజన్, ఇంకోవైపు వికాస్ రాజ్ పేర్లు వినిపిస్తుండడంతో ఆసక్తికర చర్చ నడుస్తోంది. గతంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిగా పనిచేసిన అనుభవం వికాస్ రాజ్ కు ఉంది. క్షేత్రస్థాయిలో ఆయనకు పాలనపై పట్టు ఉంది. అందుకే రేవంత్ ఆయన వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. జియేశ్ రంజన్ కు సైతం మంచి ట్రాక్టర్ ఉంది. గత ప్రభుత్వ హయాంలో సుదీర్ఘకాలం పాటు ఐటి పరిశ్రమల శాఖ కార్యదర్శిగా పనిచేశారు. ప్రపంచ దిగ్గజ సంస్థలను హైదరాబాద్కు రప్పించడంలో కీలక పాత్ర పోషించారు. గత రెండున్నర సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వంలో సైతం మంచి సమర్థత చూపిస్తున్నారు. అయితే ఈ ఇద్దరిలో ఒకరు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కావడం ఖాయం అని తెలుస్తోంది. మరి తొమ్మిది రోజులు సమయం ఉండడంతో.. రాష్ట్ర ప్రభుత్వం ఎంపికలో వేగవంతం చేస్తున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# కవిత సెల్ఫ్ గోల్!

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో కనీస ఉనికి లేని జనసేన పార్టీని ఆమె ప్రత్యర్థిగా ఎంచుకోవడం.. రోజు పవన్ కళ్యాణ్ పై కామెంట్స్ చేయడం ఎంత మాత్రం సరికాదన్న అభిప్రాయం వినిపిస్తోంది.

**విమర్శలు అదుపుతప్పి..**

కవిత ప్రారంభంలో గులాబీ పార్టీ అగ్ర నేతలను టార్గెట్ చేసుకున్నారు. రేవంత్ సర్కార్ పై విమర్శలు చేశారు. దీంతో పదునైన అస్త్రాలతో విరుచుకు పడతారని అంతా భావించారు. కానీ అదే పనిగా ఇప్పుడు పవన్ కళ్యాణ్ తో పాటు జనసేన ను టార్గెట్ చేసుకోవడంతో ఆమె దూకుడు గాలి బుడగ అని తేలిపోయింది. ప్రశాంత్ కిషోర్ ఇచ్చిన సలహాతో కాకుండా ఆమె సొంత అజెండాతో ముందుకు వెళుతున్నట్లు అర్థం అవుతుంది. ప్రశాంత్ కిషోర్ మార్క్ పాజిటివ్ పాలిటిక్స్ కాకుండా.. ఆమె ఎంచుకున్న పొలిటికల్ లైన్ సొంత పార్టీ శ్రేణులను సైతం విస్మయ పరుస్తోంది.

**తండ్రి బాటలోనే..**

తన తండ్రి కెసిఆర్ బాటలోనే కవిత వెళుతున్నట్లు స్పష్టమవుతోంది. ఎందుకంటే తెలంగాణ సెంటిమెంటును రగిలించే ప్రయత్నంలో కెసిఆర్ నోటి నుంచి నిత్యం వచ్చే మాట చంద్రబాబు. తెలంగాణ రాజకీయాల్లో సెంటిమెంటును రగల్చాలన్న.. రాజకీయంగా మైలేజ్ సాధించాలనుకున్నా కెసిఆర్ చంద్రబాబును టార్గెట్ చేస్తుంటారు. ఆయనను ఒక బూచిగా చూపిస్తుంటారు. ఇప్పుడు కవిత కూడా తండ్రి మాదిరిగానే పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేయడం ద్వారా సెంటిమెంట్ రాజకీయాలకు తెర తీస్తున్నారా అనే అనుమానాలు కూడా ఉన్నాయి. తెలంగాణతో పాటు ఇక్కడి రాజకీయ సమీకరణలతో ఎటువంటి సంబంధం లేని పవన్ కళ్యాణ్ చుట్టూ కవిత రాజకీయం చేయడం వెనుక ఈ రకమైన వ్యూహం ఉందో ఎవరికి అర్థం కావడం లేదు.

**కొత్తగా శత్రువును సృష్టించుకుని..**

పవన్ కళ్యాణ్ పై విమర్శల విషయంలో కవిత సెల్ఫ్ గోల్ వేసుకుంటున్నారన్న చర్చ నడుస్తోంది. పవన్ కళ్యాణ్ ను ఒక పెద్ద విలన్ గా చిత్రీకరించి.. ఆయనపై కవిత చేస్తున్న విమర్శలు అపరిపక్వంగా, తెలివి తక్కువతనంగా ఉన్నాయని తెలంగాణ వాదులు విశ్లేషిస్తున్నారు. కొత్తగా శత్రువును సృష్టించుకుని యుద్ధం చేయడం ద్వారా సమయం వృధా తప్ప.. వచ్చిన ప్రయోజనం ఏమీ ఉండదు. అయితే ప్రశాంత్ కిషోర్ ఒక ప్రత్యేక లైన్ ఇచ్చి పోరాటం చేయమన్నారు. కానీ కవితకు ఆ ప్రతిపాదనలు నచ్చలేదు. తన తండ్రి చంద్రబాబును టార్గెట్ చేసుకున్న మాదిరిగానే.. తాను పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేసుకుని రాజకీయం చేయాలనుకుంటున్నారు. అంతకుమించి ఏమీ కనిపించడం లేదు కూడా..

# ప్రభుత్వ ఖజానాకు తూట్లు..
# ఫామ్ ల్యాండ్ పేరుతో నయా దందా..!?


## 10 శాతం భూమి ఎవరి జేబులోకి?

### అనుమతులు లేకుండా ప్లాట్ల విక్రయాలు.. అధికారుల మౌనంపై అనేక అనుమానాలు..

### నల్లగొండ జిల్లా కలెక్టర్, ఆర్డీవో స్పందించేదెన్నడు? ఇక తహసీల్దార్ మాటేమిటి..!?

నల్గొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్)

**నిబంధనలను తుంగలో తొక్కి, అనుమతుల ఊసే లేకుండా గడియ గౌరారం శివారులో, సాగుతున్న 8 ఎకరాల 24 గుంటల అక్రమ ఫామ్ ల్యాండ్ వెంచర్ వ్యవహారం, ఇప్పుడు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమైంది. డీటీసీపీ నుంచి లేఅవుట్ అనుమతి లేదు, పంచాయతీ నుంచి ఎలాంటి ఎన్‌ఓసీ లేదు, అయినా ప్లాట్ల విక్రయాలు మాత్రం యథేచ్ఛగా కొనసాగుతున్నాయి.**








### ఆ 10 శాతం భూమి మాయాజాలం ఏంటి?

ఏదైనా లేఅవుట్‌లో నిబంధనల ప్రకారం 10 శాతం స్థలాన్ని పార్కు, రోడ్లు, ప్రజా అవసరాల కోసం వదిలిపెట్టాలి. ఆ భూమి తాత్కాలికంగా కంపెనీ పేరు మీద ఉంటుంది. తర్వాత ప్లాట్లు కొన్న వారంతా కలిసి అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నాక, ఆ భూమిని చట్టబద్ధంగా ఆ అసోసియేషన్ పేరు మీదకు మార్చాలి. కానీ ఇక్కడ అసలు లేఅవుట్ అనుమతే లేని, ఈ అక్రమ వెంచర్‌లో ఆ 10 శాతం భూమి ఎవరి పేరు మీద రిజిస్ట్రేషన్ అవుతుంది? అది ఎలా సాధ్యం? డీటీసీపీ అనుమతి లేకుండా, లేఅవుట్ కాని భూమిలో కామన్ ఏరియాకు చట్టబద్ధతే ఉండదు. అంటే ఆ 10 శాతం భూమి కూడా అక్రమమే కదా.!? రేపు కంపెనీ ఆ భూమిని కూడా వేరేవాళ్లకు అమ్మేసినా, కొనుగోలుదారులు కోర్టుల చుట్టూ తిరగాల్సిందే. అనుమతి లేని వెంచర్‌లో "అసోసియేషన్‌కు అప్పగిస్తాం" అనేది, కొనుగోలుదారులను బురిడీ కొట్టించే మాట, మాత్రమేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### ప్రభుత్వ భూమి కబ్జా.. సరిహద్దులు మాయం

ఈ వెంచర్‌లో ప్రభుత్వ భూమిని కూడా కలిపేశారన్న, ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సర్వే నెంబర్లు 24, 25లలో ఉన్న ప్రభుత్వ భూమి, బాటలను కూడా ప్లాట్లుగా మార్చి అమ్మకానికి పెట్టారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అసలు ప్రభుత్వ భూమి ఎంత ఉందో, వెంచర్ ఎంత ఆక్రమించిందో తేలాలంటే వెంటనే సర్వే అధికారులు, క్షేత్రస్థాయిలో పూర్తి సర్వే చేసి సరిహద్దులు నిర్ధారించాలి. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని, బోర్డులు పెట్టి భద్రం చేయాలి. కానీ అధికారులు ఆ దిశగా అడుగు వేయడంలో, ఆలసత్వం ఎందుకనేది అంతు చిక్కని ప్రశ్నగా మారింది. అధికారుల మౌనం వెనుక అంతర్యం ఏంటి?




### అధికారుల మౌనం వెనుక అంతర్యం ఏంటి?

ఈ అక్రమ వెంచర్ వెనుక మండల స్థాయి అధికారుల మౌనం, వెనుక అసలు అర్థం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తహసీల్దార్, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారుల కళ్లెదుటే, ఇంత పెద్ద అక్రమం జరుగుతున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. "క్రైమ్ మిర్రర్"లో కథనాలు వచ్చిన తర్వాత హడావుడిగా క్షేత్రస్థాయికి వచ్చి, నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. కానీ పనులు మాత్రం ఆగలేదు. ప్లాట్ల విక్రయాలు ఆగలేదు. దీన్నిబట్టి అధికారుల చేతివాటమే ఈ నిర్లక్ష్యానికి కారణమా అనే అనుమానం ప్రజల్లో బలపడుతోంది.

### జిల్లా కలెక్టర్, ఆర్డీవో ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?


ఈ అక్రమ వెంచర్‌పై నల్గొండ జిల్లా కలెక్టర్, దేవరకొండ ఆర్డీవో తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కానీ ఇప్పటివరకు వారి నుంచి ఎలాంటి స్పష్టమైన చర్యలు లేవు. ఫిర్యాదులు వచ్చినా, వార్తలు వచ్చినా ఉన్నతాధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు? ఈ మౌనం వెనుక అంతర్యం ఏంటని ప్రజలు నిలదీస్తున్నారు. అధికారుల అండదండలు లేకపోతే ఇంత ధైర్యంగా అక్రమ వెంచర్ వేస్తారా?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### కొనుగోలుదారులారా జాగ్రత్త.. మోసపోకండి

పూర్తి స్థాయిలో ఎలాంటి అనుమతులు లేని ఈ వెంచర్‌లో, ప్లాట్లు కొంటే కొనుగోలుదారులు కచ్చితంగా మోసపోతారు. రేపు ఇల్లు కట్టుకోవాలన్నా అనుమతులు రావు,బ్యాంకు లోను ఇవ్వదు. భవిష్యత్తులో ప్రభుత్వం కూల్చివేతలు చేపడితే నష్టపోయేది అమాయక ప్రజలే. తక్కువ ధరకు వస్తుందని, తక్షణ రిజిస్ట్రేషన్ అని మోసపూరిత మాటలు నమ్మి, జీవితకాలం కష్టపడి సంపాదించిన సొమ్మును బూడిదలో పోసిన పన్నీరు చేయవద్దని నిపుణులు సూచిస్తున్నారు. ఈ అక్రమ వెంచర్‌పై జిల్లా కలెక్టర్, ఆర్డీవో స్వయంగా విచారణ జరిపించాలని, ప్రభుత్వ భూమి, బాటలను వెంటనే సర్వే చేసి స్వాధీనం చేసుకుని, సరిహద్దులు ఏర్పాటు చేసి భద్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు. అనుమతులు లేకుండా వెంచర్ వేసిన నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన మండల స్థాయి అధికారులపై, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి అక్రమ వెంచర్ల జోలికి వెళ్లవద్దని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరవకపోతే, ఈ అక్రమ దందా మరింత విస్తరించి, వందలాది కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని, చింతపల్లిలో అక్రమ వెంచర్ వెనుక ఉన్న అసలు అధికారి ఎవరు? అధికారుల మౌనానికి కారణం ఏంటి? తేలాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




# తమిళనాడులో విజయ్ మేనియా!




పూనకం తెప్పించింది. దీంతో ఈ ఏడాది జన్మదిన వేడుకలు అంబరాన్ని తాకాయి. కేవలం కటౌట్లకు పాలాభిషేకాలు చేయడమే కాకుండా.. కొందరు వీరాభిమానులు ఏకంగా తమ రక్తాన్ని సేకరించి విజయ్ చిత్రపటానికి రక్త తిలకం దిద్దారు. మరి కొన్ని చోట్ల అయితే ప్రమాదకరమైన రీతిలో క్రేన్ల సహాయంతో వందల అడుగుల ఎత్తున విజయ్ కటౌట్ లకు భారీ దండలు వేశారు. జాతీయస్థాయిలో సోషల్ మీడియాలో హోరెత్తింది విజయ్ జన్మదినం.

**అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి..**

తమిళనాడులో అధికారం చేపట్టిన విజయ్ తన పాలన నెల రోజులపాటు పూర్తి చేసుకుని రెండో నెలలో అడుగుపెట్టారు. ఇంతలోనే ఆయన జన్మదినం రావడంతో టీవీ కే పార్టీ శ్రేణులు ఓ రేంజ్ లో నిర్వహించాయి. సినిమాలకు పూర్తిగా స్వస్తి చెప్పి.. 108 స్థానాలు సాధించి.. కాంగ్రెస్ తో పాటు ఇతరుల సహకారంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు విజయ్. ప్రస్తుతం అసెంబ్లీ వేదికగా పాలనపై పూర్తి పట్టు సాధిస్తున్నారు. తనదైన శైలిలో రాజకీయాలు చేస్తున్నారు. దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇటీవల అసెంబ్లీలో మేకదాటు ఆనకట్టకు వ్యతిరేకంగా సీఎం విజయ్ ప్రవేశపెట్టిన ప్రభుత్వ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. తద్వారా తమిళనాడులో రాజకీయ పరిణితి దిశగా విజయ్ సక్సెస్ అయినట్టు కనిపిస్తున్నారు.

**వినూత్నంగా వేడుకలు..**

విజయ్ తమిళనాడు నాయకుడిగా అవతరించడంతో టీవీకే పార్టీ శ్రేణులు ఆనందానికి అవధులు లేవు. అందుకే ఆయన జన్మదిన వేడుకలను విచిత్రంగా, వినూత్నంగా జరుపుకున్నారు. విజయ్ ముఖచిత్రంతో పాటు ముఖ్యమంత్రి అనే అక్షరాల టాటూలను ఒంటిపై శాశ్వతంగా వేయించుకుంటూ తమ అభిమానాన్ని చాటుకున్నారు కొందరు అభిమానులు. ప్రభుత్వ పాలనా పగ్గాలు చేపట్టిన తర్వాత వచ్చిన మొదటి పుట్టినరోజు కావడంతో.. విజయ్ పిలుపు మేరకు తమిళనాడు వ్యాప్తంగా విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు కార్యకర్తలు. ప్రతి జిల్లాతో పాటు నియోజకవర్గ కేంద్రాల్లో పెద్ద ఎత్తున అన్నదానాలు నిర్వహించి పేదల ఆకలిని తీర్చారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పుట్టిన నవజాత శిశువులకు బంగారంతో పాటు వెండి వస్తువులను బహుకరించారు. పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. వృద్ధాశ్రమాలు, అనాధ శరణాలయాల్లో పండ్లు, దుస్తులు పంపిణీ చేశారు.

# టిటిడితో పాటు అన్ని దేవాలయాల్లో ప్రక్షాళన

### రెండేళ్లుగా వైదికంగా ముందుకు తీసుకెళ్లు ప్రయత్నం

### జగన్ పాలనలో ఆయాలను భ్రష్టు పట్టించారు

### దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

అమరావతి: దేవాలయాలు సమాజంలో భాగమని, అక్కడి కార్యక్రమాలు ప్రజల్లో భాగమని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. టీటీడీతో పాటు అన్ని దేవాలయాలను ప్రక్షాళన చేయడంతో పాటు వైదికంగా ముందుకు తీసుకెళ్లడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి సూచనలు, సలహాలతో అత్యంత పవిత్రమైన ఆలోచనతో ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఆధ్యాత్మిక, సనాతన పరిరక్షణ కేంద్రాలుగా అనేక ఆలయాలను తీసుకువచ్చామని తెలిపారు. రెండేళ్ల పాలన గురించి ప్రజలకు ఎప్పటికప్పుడు వివరించాలనేది ముఖ్యమంత్రి అభిమతమని.. దానిలో భాగంగా వరుస కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖలో రెండు సంవత్సరాల ప్రగతిపై ఆనం మాట్లాడుతూ.. 2019-24 మధ్య రాష్ట్రంలో విచ్ఛిన్నకరమైన వాతావరణం ఉందని విమర్శించారు. దేవాలయాలు సమాజంలో భాగమనే విషయాన్ని నాడు మర్చిపోయారని మండిపడ్డారు. 2024లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంభించాలని భావించినప్పుడు అప్పటికే భక్తులు, హిందూ బంధువులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. రామతీర్థంలో శ్రీరామచంద్రుడి శిరచ్ఛేదం, దుర్గమ్మ క్షేత్రంలో వెండిసింహాలు మాయం, అంతర్వేదిలో రథం దగ్ధం వంటి అనేక సంఘటనలు నాడు జరిగాయని గుర్తుచేశారు. నాడు ఆ ప్రభుత్వం కనీసం పశ్చాత్తాపం కూడా వ్యక్తం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# భూమి గురించి అడిగితే ఎస్‌బిఐపై పగబట్టారు

### రాయదుర్గం భూమల వేలంపై హరీష్ రావు ఫైర్

మహబూబ్‌నగర్: హైదరాబాద్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అప్పటి ప్రభుత్వం ఎకరం భూమిచ్చిందని, అయితే...రేవంత్ రెడ్డి బ్యాంక్‌కు ఇచ్చిన భూమిని అమ్మేసిండని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. అంతేగాకుండా ఇప్పుడు ఎస్‌బిఐ మీద పగపట్టిండని మండిపడ్డారు. అచ్చంపేట బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఎస్‌బీఐకి ఇచ్చిన భూమిని వేలానికి ఇచ్చిండు.. భూమిని అమ్మేసిండు. అమ్మేస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోర్టుకు వెళ్లింది. మాకు ఎకరం భూమి ఇచ్చిరు. ఇది కూడా ఉచితంగా ఏం ఇయ్యలేదు. మేము దాదాపు రూ.20 కోట్లు పెట్టి ఈ భూమి కొనుక్కున్నమని.. ఈ భూమి మా పొజిషన్‌లో ఉన్నది. పైసల్ పెట్టి కొన్న మా భూమి రేవంత్ రెడ్డి ఎట్లా అమ్ముకున్నడు.. అని హైకోర్టుకు పోయారన్నారు.కోర్టు వాళ్లు పైసలు పెట్టి కొన్నది నిజమే కదా ఈ అమ్మకం తప్పు అని స్టే ఇచ్చింది. ఖతం రేవంత్ రెడ్డి ఎస్‌బీఐ మీద పగపట్టిండు. ఎస్‌బీఐని నిషేధిస్తాం. ఎస్‌బీఐలో ఉండే ఫిక్స్‌డ్ డిపాజిట్లు బయటకు తీసేస్తాం. ఎస్‌బీఐకి రాష్ట్ర ప్రభుత్వానికి ఉండే ఖాతాలన్ని తీసేస్తా.. అని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను కూడా బ్లాక్ మెయిల్ చేస్తుండు.. రేవంత్ రెడ్డి తీరు ఎవరన్నా ప్రశ్నిస్తే పగబడ్తమన్నట్టు ఉంది.


GHMC
hmda Growing Global
TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ఆందోళన నెలకొంది. చినుకు పడడమే కష్టంగా మారింది. నైరుత ప్రవేశించినా చుక్కనీరు చిక్కలేదు. భూములు తడవలేదు. వ్యవసాయం పూర్తిగా పడకేసింది. నదులు నోరెళ్లబెట్టాయి. భూగర్భజలాలు అడుగంటాయి. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే సాగు ఎలా ఉన్నా తాగునీటికి తీవ్ర కటకట ఏర్పడేలా ఉంది. కృష్ణా,గోదావరి నదులు వట్టిపోయాయా అన్నట్లుగా మారాయి. ఈ పాటికి గోదావరిలో ఎగువ నుంచి నీరు వచ్చేది. దీంతో సాగు సాగేదెలా అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే రైతుల కోణంలో చూస్తే పరిస్థితి అంత సులభంగా కనిపించడం లేదు. గతంలో కొన్ని ప్రత్యామ్నాయ పంటలకు మార్కెట్ అనిశ్చితి, ధరల హెచ్చుతగ్గులు, కనీస మద్దతు ధర అమలులో ఎదురైన సమస్యలు రైతుల్లో సందేహాలను పెంచుతున్నాయి. వరికి ఉన్న మార్కెట్ భరోసా ఇతర పంటలకు లేదనే భావన రైతుల్లో కనిపిస్తోంది. వ్యవసాయం కేవలం రైతు కుటుంబానికే పరిమితం కాకుండా వ్యవసాయ కూలీలు, యంత్రాల యజమానులు, రవాణా రంగం, గ్రామీణ ఉపాధితో ముడిపడి ఉండటంతో పంటల ఎంపికపై తీసుకునే నిర్ణయాలు విస్తృత ప్రభావం చూపే అవకాశం ఉంది. ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపుతున్నదని వాతావరణ శాఖ తెలియచేస్తోంది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాగే ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోనే ఈ పరిస్థితులు కనిపించడం వల్ల వ్యవసాయ రంగం, నీటి వనరుల నిర్వహణ, గ్రామీణ జీవనోపాధులపై ప్రభావం ఎంత మేరకు ఉంటుందన్న చర్చ సాగుతోంది. అయితే వాతావరణ పరిస్థితులు నిరంతరం మారుతుంటాయని, రాబోయే రోజుల్లో వర్షాల పరిస్థితిలో మెరుగుదల సంభవించే అవకాశాన్ని కూడా కొట్టిపారేయలేమని నిపుణులు చెబుతున్నారు. తెలంగాణ రైతాంగం ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా మృగశిర కార్తెతో పాటు ఖరీఫ్ సీజన్‌పై ఆశలు పెట్టుకుంది. జూన్ తొలి వారం నుంచే నాగలి పట్టి, నారుమళ్లు పోసి, విత్తనాలు సిద్ధం చేసుకున్న రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు. అయితే సాధారణంగా కనిపించే నైరుతి వర్షపాత చురుకుదనం ఈసారి అనేక ప్రాంతాల్లో కనిపించకపోవడంతో వ్యవసాయ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవు తోంది. వాతావరణ నిపుణులు, అంతర్జాతీయ పరిశోధనా సంస్థలు, భారత వాతావరణ శాఖ విడుదల చేస్తున్న విశ్లేషణల ప్రకారం, పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన


## ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ఆందోళన!

ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతున్నది. వాతావరణ మార్పుల కారణంగా నైరుతి రుతుపవనాల పురోగతిపై ప్రభావం చూపుతున్నాయి. భారత వాతావరణ శాఖకు సంబంధించిన గణాంకాలను ఉటంకిస్తూ ప్రచురితమైన నివేదికల ప్రకారం, వ్యాప్తంగా సుమారు 64 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి. దేశంలోని పలు రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణలోనూ వర్షాల పురోగతిపై రైతులు, వ్యవసాయ నిపుణులు, నీటివనరుల ప్రణాళికాధికారులు దృష్టి సారిస్తున్నారు. జిల్లాల వారీగా, మండలాల వారీగా పరిస్థితులు భిన్నంగా ఉండే అవకాశం ఉన్నందున స్థానిక గణాంకాలను నిరంతరం సమీక్షించాల్సిన అవసరం ఉంది. వర్షపాతం ఆలస్య మవడం వల్ల సాగు పనుల షెడ్యూల్, విత్తనాల వినియోగం, నీటి అవసరాలు, వ్యవసాయ పెట్టుబడులపై ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రకృతి ప్రభావంతో పాటు జల నిర్వహణ సామర్థ్యం, నీటి నిల్వల వినియోగం, సాగునీటి ప్రణాళికలు కూడా ప్రస్తుత పరిస్థితుల్లో చర్చకు వస్తున్నాయి. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణ వంటి అంశాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని మౌలిక వసతుల సమర్థ వినియోగం, రిజర్వాయర్ల నిర్వహణ, నీటి పంపిణీ వ్యవస్థల మెరుగుదల వంటి అంశాలు కూడా చర్చలో ఉన్నాయి. అయితే ఈ అంశాలపై సాంకేతిక, ఆర్థిక, పరిపాలనా కోణాలను సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత పరిస్థితి ఒకవైపు వాతావరణ ప్రభావాన్ని గుర్తు చేస్తే, మరోవైపు నీటి వనరుల దీర్ఘకాలిక నిర్వహణ ఎంత కీలకమో కూడా స్పష్టం చేస్తోంది. వర్షాలు ఆలస్యమవడం, సాధారణ స్థాయిలో లేకపోవడం వంటి పరిస్థితులు కొత్తవి కావు. అయితే వాతావరణ మార్పుల ప్రభావం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ముందస్తు ప్రణాళిక, శాస్త్రీయ వ్యవసాయం, సమర్థవంతమైన జల నిర్వహణ మరింత కీలకంగా మారాయి. ప్రభుత్వం, వాతావరణ నిపుణులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతు సంఘాలు, స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేస్తే ప్రస్తుత సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి. రైతులకు సమయానుకూల సమాచారం, పంటలపై శాస్త్రీయ మార్గదర్శకాలు, నీటి వనరుల సమర్థ వినియోగం వంటి అంశాలు రాబోయే రోజుల్లో కీలకపాత్ర పోషించనున్నాయి. ప్రకృతి సవాళ్లను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాకపోయినా, వాటి ప్రభావాన్ని తగ్గించే ముందస్తు చర్యలు మాత్రం మన చేతుల్లోనే ఉన్నాయి. అందుకే ఆందోళన కంటే అప్రమత్తతకు, విమర్శల కంటే కార్యాచరణకు, నిరాశ కంటే ముందుచూపుకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది.

నీటి లభ్యతపై అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరం ఉండే పొద్దుతిరుగుడు, పత్తి, మొక్కజొన్న, ఉల్లి వంటి ప్రత్యామ్నాయ పంటలను పరిశీలించాలని ప్రభుత్వం సూచిస్తోంది. పరిమిత నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ సూచనలు చేస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.

ఒక పసిపాప చేతిలో రంగురంగుల బుడగ పట్టుకుని ఆనందంతో కిలకిలా నవ్వుతోంది. ఆ రంగుల ప్రపంచాన్ని చూసి ఆమె కళ్ళు అమాయకత్వంతో వెలిగిపోతున్నాయి. కానీ, అంతలోనే ఒక చిన్న గాలి విసురుకో, లేక చిన్న ముల్లు తాకడమో జరిగింది. ఆ బుడగ క్షణంలో పగిలిపోయింది. మరుక్షణమే ఆ పసిపాప పెదవులపై ఉన్న నవ్వు మాయమై, కన్నీళ్లుగా మారిపోయింది. ఈ చిన్న, నిత్య జీవిత దృశ్యంలోనే మానవ ఉనికికి సంబంధించిన ఒక అతిపెద్ద, జవాబు లేని ప్రశ్న దాగి ఉంది అసలు ఆనందం అంటే ఏమిటి? అది మన జీవితంలో శాశ్వతంగా నిలుస్తుందా, లేక ఆ గాలి బుడగలాగే క్షణికమైనదా? యుగయుగాలుగా తత్వవేత్తలు, సాధువులు, ఆధునిక శాస్త్రవేత్తలు సైతం ఈ రంగుల బుడగ వెనుక ఉన్న రహస్యాన్ని, ఆనందం యొక్క అసలు చిరునామాను వెతుకుతూనే ఉన్నారు. మానవ మనసును నిరంతరం తొలిచే ఈ అన్వేషణలో మనం కూడా కాస్త లోతుగా ప్రయాణించి చూద్దాం. మనం సాధారణంగా ఆనందాన్ని ఒక అద్భుతమైన అనుభూతిగా భావిస్తాం.

# ఆనందం ఎక్కడ ఉంది?



అనుకున్న కోరిక తీరినప్పుడు కలిగే తృప్తి, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ప్రియమైనవారిని కలిసినప్పుడు గుండెల్లో నిండే సంతోషం, సమాజంలో ఒక పెద్ద విజయం సాధించినప్పుడు కలిగే గర్వం ఇవన్నీ మనకు ఆనందాన్ని ఇస్తాయి. కానీ ఈ అనుభూతులన్నింటికీ ఒక ఉమ్మడి బలహీనత ఉంది. అవన్నీ వచ్చి పోతుంటాయి. నిన్న మనల్ని ఎంతగానో సంతోషపెట్టిన వస్తువు, ఈరోజు అంతగా ఉత్తేజపరచకపోవచ్చు.

మనం ఎంతో ఇష్టపడి, కష్టపడి కొనుక్కున్న సరికొత్త వాహనం మొదటి వారం రోజులు ఇచ్చే ఆనందం వేరు. కానీ ఆరు నెలలు గడిచేసరికి, అది కేవలం ఒక నిత్యకృత్యంగా, మామూలు విషయంగా మారిపోతుంది. మానవ మనస్తత్వశాస్త్రవేత్తలు ఈ వింత ప్రవర్తనను హెడోనిక్ అడాప్టేషన్ అని పిలుస్తారు. అంటే, మనిషి ఎంతటి గొప్ప సుఖాన్ని లేదా వైభవాన్ని పొందినా, కొంతకాలానికి మానసికంగా దానికి పూర్తిగా అలవాటుపడిపోతాడు. ఆ తర్వాత మళ్ళీ తన పాత సాధారణ స్థితికే చేరుకుంటాడు. ఈ మానసిక వాస్తవమే అసలు ఆనందం శాశ్వతమేనా? అనే అంతర్గత ప్రశ్నకు మూలబీజం వేస్తుంది. పురాతన గ్రీకు మహాతత్వవేత్త అరిస్టాటిల్ మానవ ఆనందాన్ని రెండు స్పష్టమైన రకాలుగా విభజించాడు. మొదటిదితాత్కాలిక ఇంద్రియ సుఖం లేదా క్షణిక ఆనందం, దీన్ని ఆయన హెడోనియా అన్నాడు. రెండూ అర్థవంతమైన, బాధ్యతాయుతమైన జీవనం ద్వారా లభించే గాఢమైన ఆత్మతృప్తి, దీనిని ఆయన యూడైమోనియా అని పిలిచాడు. అరిస్టాటిల్ దృష్టిలో, కేవలం భౌతిక సుఖాలను వెంటాడటం వల్ల వచ్చే ఆనందం ఎప్పుడూ తాత్కాలికమే. కానీ సమాజంలో సద్గుణంతో, ఆదర్శవంతమైన విలువలతో జీవించడం ద్వారా లభించే ఒక లోతైన సంతృప్తి మాత్రమే మనిషి జీవితంలో దీర్ఘకాలం నిలుస్తుంది. అతని శిష్యపరంపరలో వచ్చిన ఎపిక్యూరియన్ తత్వవేత్తలు కూడా, నిజమైన ఆనందం విచ్చలవిడి భోగలాలసతలో లేదు, మన కోరికలను నియంత్రించుకోవడంలోనే ఉందని బలంగా బోధించారు. మరోవైపు రోమన్ స్టోయిక్ తత్వవేత్తలైన సెనెకా, ఎపిక్టేటస్, మార్కస్ ఆరేలియస్ ఈ విషయంపై మరో అడుగు ముందుకేసి మాట్లాడారు. బాహ్య పరిస్థితులపై, ఇతరుల ప్రవర్తనపై ఆధారపడిన ఆనందం ఎన్నడూ స్థిరంగా ఉండదని వారు స్పష్టం చేశారు. మనిషి తన అంతరంగాన్ని, ఆలోచనలను క్రమశిక్షణలో ఉంచుకున్నప్పుడే నిజమైన మనశ్శాంతి సాధ్యమవుతుందని వారు వాదించారు. , మనం నియంత్రించలేని విషయాలైన ధనం, కీర్తి, సమాజపు గుర్తింపు మీద ఆధారపడిన ఆనందం ఎప్పటికీ అశాశ్వతమే.

భారతీయ తత్వశాస్త్రం ఈ ఆనంద సిద్ధాంతాన్ని మరింత ఆధ్యాత్మిక లోతులతో చర్చించింది. మన వేదాంత దర్శనం ప్రకారం, మనం నిత్య జీవితంలో అనుభవించే సుఖదుఃఖాలు కేవలం మన మనసుకు, శరీరానికి సంబంధించిన తాత్కాలిక సంచలనాలు మాత్రమే. కానీ మనిషి యొక్క అసలు స్వరూపం అయిన ఆత్మ అనేది సత్-చిత్-ఆనంద స్వభావం కలిగినది. అంటే, ఆనందం అనేది మనం బయటి ప్రపంచంలో, వస్తువుల్లో వెతుక్కునే పరాయి వస్తువు కాదు, అది మనలోనే ఉన్న మన సొంత అంతర్గత స్వభావం. బాహ్య వస్తువుల ద్వారా వచ్చే సుఖం కాలంతో పాటు కరిగిపోయినా, మన అంతరంగ నిజస్వరూపాన్ని మనం గుర్తించినప్పుడు లభించే ఆనందం మాత్రం ఎప్పటికీ శాశ్వతంగా నిలిచిపోతుందని ఈ సనాతన దర్శనం చెబుతోంది. గౌతమ బుద్ధుడు ఈ ఆనంద విషాదాల ప్రశ్నకు మరింత ప్రాక్టికల్ సమాధానం ఇచ్చాడు. ఈ విశ్వంలో శాశ్వతమైనది ఏదీ లేదని, ప్రతి క్షణం ప్రతిదీ మార్పుచెందుతూనే ఉంటుందని ఆయన బోధించిన అనిత్య సూత్రం స్పష్టం చేస్తోంది. సుఖమైనా, తీవ్రమైన దుఃఖమైనా రెండూ కాలప్రవాహంలో కొట్టుకుపోయే తాత్కాలిక అలలే. మనం ఈ అశాశ్వత ప్రపంచంలో శాశ్వత సుఖం కోసం పట్టుబట్టి వెంపర్లాడటమే మానవాళి ఎదుర్కొంటున్న నిజమైన దుఃఖానికి మూలకారణం అని బుద్ధుని ప్రధాన బోధన.

ఎందుకంటే, స్వభావరీత్యా శాశ్వతం కాని ఒక వస్తువును లేదా బంధాన్ని శాశ్వతం చేయాలని ప్రయత్నించడం ఒక వ్యర్థమైన పోరాటం. దీనికి బదులుగా, ప్రకృతిలో జరిగే నిరంతర మార్పును సహజంగా అంగీకరించడం, ప్రతి క్షణాన్ని ఉన్నదున్నట్టుగా స్వీకరించడం నేర్చుకుంటే, మనసులోని ఆరాటం తగ్గి ఒక అద్భుతమైన సమతుల్య మనశ్శాంతి లభిస్తుంది. నేటి ఆధునిక శాస్త్రీయ పరిశోధనలు కూడా మన పురాతన ఋషుల జ్ఞానాన్నే శాస్త్రీయంగా ధృవీకరిస్తున్నాయి. పాజిటివ్ సైకాలజీ (సానుకూల మనస్తత్వశాస్త్రం) చేసిన సామాజిక అధ్యయనాల ప్రకారం, ఊహించని విధంగా లాటరీ తగిలి కోటీశ్వరులైన వారైనా, లేదా ఒక దురదృష్టకరమైన ప్రమాదంలో తమ శరీర అవయవాన్ని కోల్పోయిన వారైనా కొన్ని నెలల కాలం గడిచిన తర్వాత వారి దైనందిన ఆనంద స్థాయి మళ్లీ మునుపటి పాత స్థితికే చేరుకుంటుందని తేలింది. దీనినే శాస్త్రవేత్తలు హెడోనిక్ సెట్ పాయింట్ అంటారు. అంటే, జీవశాస్త్రపరంగా ప్రతి మనిషికి ఒక సహజమైన, అంతర్లీన ఆనంద స్థాయి ఉంటుంది. బాహ్య ప్రపంచంలో జరిగే మంచి చెడు సంఘటనలు ఆ స్థాయిని తాత్కాలికంగా పైకి కిందికి కదిలించినా, కొంతకాలానికి మానసిక వ్యవస్థ మళ్ళీ తన పాత మూల స్థానానికి తిరిగివస్తుంది. ఈ ఆధునిక కోణంలో చూసినా, శాశ్వత ఆనందం అనేది ఏదో ఒక బాహ్య సంఘటన ద్వారా లేదా వస్తువు ద్వారా సాధించగలిగేది కాదు. అది ఒక నిరంతర జీవనశైలి, మనసును మలచుకునే ఒక అద్భుతమైన మానసిక అలవాటు. ఈ విభిన్న దర్శనాలను, శాస్త్రీయ కోణాలను లోతుగా పరిశీలించాక మనకు అర్థమయ్యే పరమ సత్యం ఏమిటంటే బాహ్య పరిస్థితుల మీద లేదా ఇతరుల మెప్పుదల మీద ఆధారపడిన ఏ ఆనందమూ ఎన్నటికీ శాశ్వతం కానేరదు. డబ్బు, హోదా, పదవి, ప్రశంసలు, లౌకిక సంబంధాలు ఇవన్నీ మనకు తాత్కాలికంగా క్షణికమైన సంతోషాన్ని ఇవ్వగలవే తప్ప, గుండెల్లో శాశ్వత తృప్తిని నింపలేవు. కానీ అదే సమయంలో, మానవ హృదయంలో ఒక చెక్కుచెదరని లోతైన శాంతి సాధ్యమేనని ఈ తత్వాలన్నీ ఏకగ్రీవంగా ఒప్పుకుంటున్నాయి. ఆ నిజమైన శాంతి బయట ఎక్కడో దొరికేది కాదు, మన అంతరంగంలో రోజువారీ సాధనతో పెంపొందించుకోవలసినది. ఉన్నదానితో సంతృప్తి చెందడం, తోటివారి పట్ల కృతజ్ఞతా భావాన్ని కలిగి ఉండటం, అనవసరమైన గతంలోనో లేదా ఊహాజనిత భవిష్యత్తులోనో కాకుండా ఈ వర్తమాన క్షణంలో జీవించడం ఇవి అలవాటు చేసుకుంటే, బాహ్య ప్రపంచం ఎంతగా మారినా మన మనసు గాయపడదు. మానవ జీవితంలో ఆనందాన్ని ప్రధానంగా రెండు రకాలుగా విభజించవచ్చు. మొదటిది భౌతిక ఆనందం (హెడోనియా). ఇది స్వభావరీత్యా తాత్కాలికం మరియు క్షణికమైనది, లగ్జరీ వస్తువులు, శారీరక సుఖాలు, మరియు బాహ్య ప్రపంచంలో సాధించే విజయాల ద్వారా ఇది లభిస్తుంది. రెండవది అంతరంగ ఆనందం (యూడైమోనియా). ఇది నిలకడైనది, శాశ్వతమైనది మరియు స్థిరమైన స్వభావం కలిగినది. ఈ గాఢమైన అనుభూతి బాహ్య వస్తువుల వల్ల కాకుండా మనిషిలోని సద్గుణాలు, ఉన్నదానితో తృప్తి చెందడం మరియు ఫలితాన్ని ఆశించకుండా చేసే నిష్కామ కర్మ (బాధ్యతాయుతమైన పనులు) ద్వారా మాత్రమే సొంతమవుతుంది. బహుశా మన అసలు ప్రశ్న ఆనందం శాశ్వతమేనా? అని కాకుండా, మనం అశాశ్వతమైన దేనిని ఆనందంగా భ్రమపడుతున్నాం? అని మార్చుకోవాలి. చేతిలోని రంగుల బుడగ పగిలిపోయిన ఆ పసిపాప, కాసేపు ఏడ్చి, మళ్ళీ కన్నీళ్లు తూడ్చుకుని మరో కొత్త బుడగ కోసం నవ్వుతూ పరుగెడుతుంది. సరిగ్గా ఇదే మానవ సహజ స్వభావం. మనం కూడా జీవితంలో ఒక భౌతిక సుఖం దూరం కాగానే, ఆ బాధను మర్చిపోవడానికి మరో సుఖాన్ని వెతుక్కుంటూ జీవితాంతం అలసిపోకుండా పరుగెడుతూనే ఉంటాం. కానీ ఒక్క క్షణం ఈ పరుగును ఆపి, మనసును ప్రశాంతం చేసుకుని లోపలికి తొంగిచూస్తే ప్రతి లౌకిక అనుభవం వెనుక మారని ఒక నిశ్శబ్ద శాంతి, ఒక సాక్షీభావం దాగి ఉన్నట్టు మనకు స్పష్టంగా తెలుస్తుంది. అదే బహుశా ఈ సృష్టిలో శాశ్వత ఆనందానికి అత్యంత దగ్గరి రూపం. బాహ్య ప్రపంచంలో శాశ్వతత్వాన్ని వెతకడం అసాధ్యమైనా, అంతరంగంలో ఆ అమూల్యమైన శాంతిని పెంపొందించుకోవడం మాత్రం ప్రతి మనిషి చేతుల్లోనే ఉంది. ఆనందం జీవితంలో బుడగలా పగిలిపోకుండా ఉండాలంటే, దానిని బయటి వస్తువుల్లో కాదు మన మనసు లోతుల్లో వెతుక్కోవాలి. శతాబ్దాలుగా మహర్షులు, తత్వవేత్తలు మానవాళికి అందించిన పరమ పవిత్రమైన సందేశం ఇదే!




డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169


## మాస్కోపై విరుచుకుపడ్డ ఉక్రెయిన్

### డ్రోన్‌లతో వరుస దాడులతో రష్యా ఉక్కికిబిక్కిరి

మాస్కో: రష్యాపై ఉక్రెయిన్ భీకర దాడులు కొనసాగిస్తోంది. మాస్కో, దాని పరిసరాల ప్రాంతాలే లక్ష్యంగా ఆదివారం వందల డ్రోన్లతో విరుచుకుపడింది. వాటిలో దాదాపు 60 డ్రోన్లను కూల్చేసినట్లు రష్యా ఎయిర్ డిఫెన్స్ అధికారులు వెల్లడించారు. దాడుల నేపథ్యంలో నగరంలోని నాలుగు విమానాశ్రయాలు మూతపడ్డాయి. క్రిమియాపై కూడా ఉక్రెయిన్ దాడులకు పాల్పడుతుండడంతో అదనపు భద్రతా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా క్రిమియాలో సోమవారం జరగాల్సిన అన్ని బహిరంగ కార్యక్రమాలను అధికారులు రద్దు చేశారు. సాధ్యమైనంత వరకు విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు.. ఇంధన సదుపాయాలు, చమురు శుద్ధి కేంద్రాలపై కీవ్ దాడులు చేయడంతో క్రిమియా ప్రాంతంలో ఇంధన సరఫరాకు తీవ్ర అంతరాయం నెలకొంది. దీంతో నగరవ్యాప్తంగా ఉన్న పెట్రోల్ స్టేషన్లలో ప్రజలకు, ప్రభుత్వేతర సంస్థలకు ఇంధన విక్రయాలను నిలిపివేశారు. విరామం ఇవ్వకుండా ఉక్రెయిన్ ప్రతిరోజూ వందల డ్రోన్‌లతో విరుచుకు పడుతుండడంతో మాస్కో ఉక్కిరిబిక్కిరవుతోంది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌లోని దక్షిణ ఒడెసా ప్రాంతంపై రష్యా చేసిన ప్రతిదాడుల్లో ఒకరు మరణించగా.. ముగ్గురు గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ దాడుల్లో పలు వాహనాలు ధ్వంసమవ్వగా.. ఇంధన నిల్వ ట్యాంకులలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి.

## అమెరికాకు షాకిచ్చిన చైనా

### పలు రక్షణ కంపెనీలపై ఆంక్షలు



బీజింగ్:అమెరికాకు చెందిన 10 సైనిక సంబంధిత కంపెనీలపై చైనా ఆంక్షలు విధించింది. ఆయా కంపెనీలకు పౌర-మిలిటరీ వినియోగ వస్తువుల ఎగుమతిని నిషేధిస్తున్నట్లు తెలిపింది. వీటిల్లో రేథియాన్, లాక్‌హీడ్ మార్టిన్ వంటి ప్రముఖ సంస్థలు ఉన్నాయి. అగ్రరాజ్యం ఇటీవల తమ రక్షణ రంగ కాంట్రాక్టుల్లో చైనా టెక్ కంపెనీలను నిషేధించిన నేపథ్యంలో బీజింగ్ ఈ చర్యలు చేపట్టింది. దీంతో పాటు అమెరికాకు చెందిన 46 కంపెనీల నుంచి ఉత్పత్తులు కొనుగోలు చేయకుండా తమ ప్రభుత్వ రంగ సంస్థలను నిరోధించనున్నట్లు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అంతే కాకుండా ఇతర దేశాలు చైనా నుంచి కొనుగోలు చేసిన వస్తువులను.. ఆంక్షలకు గురైన అమెరికా కంపెనీలకు బదిలీ చేయడాన్ని నిషేధిస్తున్నట్లు తెలిపింది. చైనా సైన్యంతో సంబంధాలు ఉన్నాయని ఆరోపిస్తూ.. అలీబాబా, బైడూ సహా పలు టెక్ కంపెనీలపై ఈ నెల ఆరంభంలో అమెరికా రక్షణ శాఖ నిషేధం విధించింది. ఇకపై ఆయా కంపెనీలు అగ్రరాజ్య సైనిక కాంట్రాక్టులను పొందలేవని తెలిపింది. ఈ ఏడాది మే నెలలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయిన ట్రంప్.. ఇరు దేశాల మధ్య పరస్పర వాణిజ్య సహకారంపై అంగీకారానికి వచ్చారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే సభ ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలన

## చింతకాని మండలంలో సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లకు అనువైన స్థలాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో జూన్ 30న నిర్వహించనున్న సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లను సోమవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, వివిధ శాఖల అధికారులతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన ప్రాంతాలను సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. అనంతరం జగనాథపురం ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను మరింత చేరువ చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయడం ప్రతి శాఖ బాధ్యత అని అన్నారు. సభకు భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సభా వేదిక నిర్మాణం, హెలిప్యాడ్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ప్రోటోకాల్ ఏర్పాట్లు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే సభకు హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, భద్రతా బందోబస్తు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని సభా ప్రాంగణం వద్ద మరియు ప్రధాన రహదారులపై ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, ప్రజల రాకపోకలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమగ్ర బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఎండి వరుణ్ రెడ్డి, రవాణా శాఖ కమిషనర్ డా. కె. ఇలంబర్తి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


## మిత్రుడి పుట్టినరోజున.. అనాథల ఆకలి తీర్చిన స్నేహితులు

### చౌటుప్పల్ అమ్మానాన్న ఆశ్రమంలో ఆరుట్ల 'బ్రదర్స్ యూత్' అన్నదానం




**సంస్థాన్ నారాయణపురం, జూన్ 22(క్రైమ్ మిర్రర్ ):** ప్రాణస్నేహితుడి పుట్టినరోజును పురస్కరించుకుని ఆరుట్ల గ్రామ యువత మానవత్వాన్ని చాటుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని అమ్మానాన్న అనాథ ఆశ్రమంలో ఆరుట్ల 'బ్రదర్స్ యూత్' సభ్యులు, స్నేహితులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అనాథలకు, అభాగ్యులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ ప్రియతమ మిత్రుడి అకాల మరణాన్ని జీర్ణించుకోలేకపోయిన స్నేహితులు.. అతని పుట్టినరోజున అనాథల ఆకలి తీర్చడమే నిజమైన నివాళి అని భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ మా ప్రాణ స్నేహితుడు మమ్మల్ని విడిచివెళ్లడం తీరని లోటు. అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, ఈ పుట్టినరోజున ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల గ్రామ బ్రదర్స్ యూత్ సభ్యులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

## హైదరాబాద్‌లో ట్రంప్ పేరుతో రోడ్డు ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలి: సీఐటీయూ

### రాజేంద్రనగర్‌లో సీఐటీయూ నిరసన ప్రదర్శన

### రాజేంద్రనగర్‌లో నిరసన ప్రదర్శన.. ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరిక




**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ కార్యాలయా నికి వెళ్లే రోడ్డుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలనే ప్రతిపాదనను తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం. చంద్రమోహన్ డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాజేంద్రనగర్ కేంద్రంలోని కాటేదాన్ చౌరస్తాలో సీఐటీయూ కాటేదాన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జాజాల రుద్రకుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎం. చంద్రమోహన్ మాట్లాడుతూ, ప్రపంచ దేశాలపై ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తూ యుద్ధాలను ప్రోత్సహించే నాయకుడిగా ట్రంప్ వ్యవహరించారని విమర్శించారు. అలాంటి వ్యక్తి పేరును హైదరాబాద్‌లోని రోడ్డుకు పెట్టాలనే ఆలోచన ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. స్థానిక ప్రజల భావాలను, దేశ సార్వభౌమాధికారాన్ని గౌరవించాలని, ప్రజల ధనాన్ని ఖర్చు చేసి విదేశీ నాయకుడి పేరును రోడ్డుకు పెట్టడం సమంజసం కాదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రతిపాదనపై పునరాలోచించి వెంటనే విరమించు కోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు పి.కె. భాస్కర్, బి. వెంకటయ్య, కాటేదాన్ ఏరియా నాయకులు సాయి, ప్రవీణ్, సచిన్, వెంకటేష్, రాములు, చంద్రయ్య, నిరంజన్, కౌశిక్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.....

## విధులకు హాజరుకాని అంగన్వాడి టీచర్ పై

# చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన సర్పంచ్ వసంత బాలు నాయక్

**సశీస్థాన్ నారాయణపురం, జూన్ 22(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సశీస్థాన్ నారాయణపురం మండలం వెంకం భావి తండా గ్రామపంచాయతీ నందు అంగన్వాడి టీచర్ గా, బూత్ లెవెల్ ఆఫీసర్ బిఎల్ఓ గా విధులు నిర్వహిస్తున్నటువంటి వడిత్య జక్క భర్త దీప్లా అనువారు విధులను సహక్రమంగా నిర్వహించడం లేదు, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. అంగన్వాడి టీచర్ గా తమ విధులను సక్రమంగా నిర్వహించడం లేదు బాధ్యతరాహీతంగా ప్రవర్తిస్తూ బిఎల్ఓ గా తనకు అనుకూలమైన వారికి ఓటరు వయసు రాకుండానే ఓటు హక్కును కల్పించడం జరిగింది తన సొంత కూతురుకీ కూడా 18 సంవత్సరాలు నిండకుండానే తనకు ఓటు కల్పించే గత అసెంబ్లీ ఎన్నికలు పార్లమెంటరీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటును వినియోగించడం జరిగింది. అక్కడి నుంచి గత ఆరు నెలలుగా ఎవరైనా తమ ఓటరులో మార్పులు చేర్పులు చేసుకునేందుకు బిఎల్ ను అడగగా నాకు ఎటువంటి సంబంధం లేదు అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు అంగన్వాడీ టీచర్గా కేవలం నెలకి రెండు మూడు రోజులు మాత్రమే వచ్చి హాజరు పట్టికలో సంతకాలు పెట్టి పిల్లలకి ఇచ్చేటువంటి పోషకాహారాలు కూడా బయట అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. అటు అంగన్వాడీ టీచర్ గా, బిఎల్ గా విదులను సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నటువంటి వడిత్య జక్క భర్త దీప్లా పై విచారణ జరిపి చర్య తీసుకోవాలని సర్పంచ్ కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.



## ధర్మాజీగూడెం పాల సంఘం చైర్మన్ గా రాచకొండ కృష్ణయ్య

**చౌటుప్పల్,జూన్ 22,క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం ధర్మాజీగూడెం గ్రామం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘంకు జరిగిన ఎన్నికలలో నూతన చైర్మన్గా రెండోసారి రాచకొండ కృష్ణయ్య ఎన్నికైనారు. డైరెక్టర్ లు గా కొంతం ఎల్లారెడ్డి జక్కలి మల్లయ్య ఊదరి యాదయ్య ఎన్నికైనారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ రాచకొండ కృష్ణయ్య మాట్లాడుతూ..పాల సంఘం అభివృద్ధి కోసం , రైతుల కోసం నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సామిడి అంజిరెడ్డి, సామిడి లింగారెడ్డి,జంగం రమేష్, జంగం అంజయ్య, ఊదరి ఎల్లయ్య, బద్రి బుచ్చయ్య, జక్కలి యాదయ్య, ఎన్నికల అధికారి చెరుకు మహేందర్ గౌడ్ , రాచకొండ భార్గవ్ లు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలి... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

## ఉప సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణకు ఎమ్మెల్యేకు వినతిపత్రం



**చౌటుప్పల్, జూన్ 22,క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండల ఉప సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు బొమ్మకంటి కిషోర్ ఆధ్వర్యంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని సోమవారం కలిసి ఉప సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం, స్థానిక సంస్థల బలోపేతానికి సంబంధించిన పలు డిమాండ్లతో వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఉప సర్పంచ్లు ఇటీవల కొన్ని సోషల్ మీడియా వేదికలు, టెలివిజన్ ఛానళ్లలో ఉప సర్పంచ్‌ల చెక్కు సంతకం అధికారాలను రద్దు చేయనున్నట్లు వస్తున్న వార్తలపై ఉప సర్పంచ్‌లు ఆందోళన వ్యక్తం చేశారు. ఉప సర్పంచ్‌లకు ప్రస్తుతం ఉన్న హక్కులు, అధికారాలను యథాతథంగా కొనసాగించాలని ఎమ్మెల్యేని కోరారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు గౌరవప్రదమైన నెలవారీ వేతనాలు ప్రభుత్వం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులుగా సేవలందిస్తున్న ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ఆర్థిక భద్రత కోసం తగిన గౌరవ వేతనాలు కల్పించాలని కోరారు. ఈ అంశాలపై స్పందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం స్థాయిలో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బాతరాజు ధనుంజయ్, మండల ప్రధాన కార్యదర్శి బోయే సదానందం, వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల సురేందర్ రెడ్డి, మండలంలోని ఉప సర్పంచ్‌లు ఫకీర్ శ్రీనివాస్ రెడ్డి, గడ్డం సత్యం,చిన్నం బాలరాజు,ఉప్పునూతల నరసింహ, పెరుమాండ్ల లింగస్వామి, ప్రభాకర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్

### లింగోజిగూడెం ఘనంగా బొడ్రాయి పండుగ...



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెం గ్రామంలో సోమవారం జరిగిన బొడ్రాయి పండుగ వేడుకల్లో చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్ గ మాట్లాడుతూ.. గ్రామంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దుష్టశక్తులు, ప్రకృతి ప్రకోపాల నుంచి కాపాడే సర్వదేవతల స్వరూపం బొడ్రాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, బి.యన్.రెడ్డి, మూడో వార్డు అధ్యక్షుడు శివారెడ్డి, కౌన్సిలర్ పాక చిరంజీవి,దేప రాజు, చింతల సాయిలు, శ్రీకాంత్, లింగస్వామి, వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి మోడల్ స్కూల్, మల్లన్నపేట్ హైస్కూల్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల అందజేత!

## ఎడమల ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం నగదు బహుమతులు పంపిణీ చేసిన భోజేందర్ రెడ్డి



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు మల్లన్నపేట్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎడమల ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ఎడమల భోజేందర్ రెడ్డి ఆర్థిక ప్రోత్సాహకాలను (స్కాలర్‌షిప్‌లను) అందజేశారు.

**మోడల్ స్కూల్ విద్యార్థులకు రూ. 30 వేల ప్రోత్సాహకం:**

?గొల్లపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో టెన్త్ క్లాస్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు భోజేందర్ రెడ్డి నగదు పురస్కారాలను అందజేశారు.

- ప్రథమ స్థానం సాధించిన చిర్ర వైష్ణవికి రూ. 15,000
- ద్వితీయ స్థానం సాధించిన బండారు కీర్తికి రూ. 10,000
- తృతీయ స్థానం సాధించిన రంగు రసజ్ఞకు రూ. 5,000 నగదును ప్రోత్సాహకంగా అందించారు. ఈ సందర్భంగా భోజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత చదువుల వైపు ప్రోత్సహించడమే తమ ఆశయమని, రాబోయే విద్యాసంవత్సరంలో కూడా ఈ స్కాలర్‌షిప్ కార్యక్రమాన్ని యథావిధిగా కొనసాగిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు అవారి చందు, శంకర్ రావు పేట్ ఉప సర్పంచ్ గుర్రం రంజిత్ రెడ్డి, గోలి రమేష్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుంకరి రవి, కళ్ళెం కిషోర్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.
- మల్లన్నపేట్ హైస్కూల్ విద్యార్థులకు నగదు పారితోషికం:
- అదేవిధంగా మల్లన్నపేట్ ప్రభుత్వ హైస్కూల్‌లో టెన్త్ క్లాస్‌లో టాప్‌గా నిలిచిన విద్యార్థులకు సర్పంచ్‌ల చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు.
- ప్రథమ స్థానం సాధించిన పడాల అక్షయకు రూ. 10,000
- ద్వితీయ స్థానం సాధించిన మామిడిపల్లి సాహిత్యకు రూ. 5,000 పారితోషికాన్ని ఎడమల భోజేందర్ రెడ్డి ఆర్థిక సాయంతో పంపిణీ చేశారు.
- ఈ పంపిణీ కార్యక్రమంలో మల్లన్నపేట్ గ్రామ సర్పంచ్ సిద్దెంకి లక్ష్మీ మల్లారెడ్డి, శంకర్ రావు పేట్ సర్పంచ్ గోలి గంగారెడ్డి, వెంగళాపూర్ సర్పంచ్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## మహిళా సంక్షేమానికి పెద్దపీట.. 32 వేల ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

### మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి స్వయం సమృద్ధి సాధించేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సోమవారం శంషాబాద్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, డిప్యూటీ కమిషనర్ సుమన్ రావుతో కలిసి స్థానిక మహిళా సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని సూచించారు. మహిళా సాధికారతకు దోహదపడే కార్యక్రమాలను ప్రభుత్వం నిరంతరం కొనసాగిస్తోందని చెప్పారు. మహిళల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనంగా 32 వేల ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేయడం సంతోషకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు....

## చెన్నూర్ అంతర్గత రహదారుల అభివృద్ధికి చర్యలు

### పనులను పరిశీలించిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,కలెక్టర్



**మంచిర్యాల జూన్ 22 (క్రైమ్ మిర్రర్) :** మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలో అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. సోమవారం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన పట్టణంలోని పాత బస్టాండ్ నుంచి రావిచెట్టు సెంటర్ వరకు చేపట్టిన రహదారి విస్తరణ పనులను పరిశీలించారు. అనంతరం రావిచెట్టు సెంటర్ నుంచి నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు పనులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణలతో కలిసి క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గ వ్యాప్తంగా రహదారులు,మురుగు కాలువల అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తామన్నారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో సుందరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. అనంతరం పట్టణంలోని చెరువు వద్ద గల ఆలయాన్ని సందర్శించి, రాబోయే పుష్కరాల ఏర్పాట్లపై సమీక్షించారు. పుష్కరాల దృష్ట్యా ఆలయ పరిసరాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల అవకాశాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తిమ్మాపురంలో ప్రాథమిక పాఠశాల పునఃప్రారంభం

**ఆత్మకూరు(ఎం),జూన్22/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సోమవారం రోజున మండల విద్యాధికారీ కె మహదేవ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సంతోష లు పునఃప్రారంభం చేయడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ కొసన లక్ష్మికిష్టయ్య యాదవ్ విద్యార్థులచే జాతీయ గీతాలాపనతో రెండు సంవత్సరాలుగా మూతపడిన పాఠశాలను పునఃప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత విద్యతపాటుగా దుస్తులు, పుస్తకాలు,షూస్, మధ్యాహ్నం భోజనం మరియు ప్రభుత్వం అందించే పథకాలకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు అవకాశాలు కల్పించాలని గ్రామ పంచాయతీ సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేసి ప్రభుత్వానికి వినతిపత్రం అందచేస్తామని అన్నారు. పాఠశాల పునఃప్రారంభానికి కృషి చేసిన ఎంఈఓ,పాఠశాల హెచ్ఎం,ఉప సర్పంచ్, గ్రామ యువతకు, గ్రామ సర్పంచికీ విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలో మోడీ 12 సంవత్సరాల సుపరిపాలనపై అవగాహన కార్యక్రమం



**ఆత్మకూరు(ఎం),జూన్ 22/క్రైమ్ మిర్రర్:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి చేసుకున్న 12 సంవత్సరాల సుపరిపాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న అధికారులకు మరియు మేధావులకు వివరిస్తూ ప్రత్యేకంగా విడుదల చేసిన జాగృతి పత్రికను పంచుతూ పర్యటించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం "అంత్యోదయ" లక్ష్యంతో దేశంలోని చిట్టచివరి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేసిందన్నారు. గత 12 సంవత్సరాలలో పేదలకు ఉచిత రేషన్, ఉజ్వల యోజన ద్వారా గ్యాస్ కనెక్షన్లు, స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్లు, ఆయుష్మాన్ భారత్ ద్వారా ఉచిత వైద్య సేవలు, రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వంటి అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసిందని వివరించారు. అలాగే డిజిటల్ ఇండియా, యూపీఐ చెల్లింపులు, మౌలిక వసతుల అభివృద్ధి, వందే భారత్ రైళ్లు, జాతీయ రహదారుల విస్తరణ, సోలార్ విద్యుత్ రంగ అభివృద్ధి వంటి కార్యక్రమాలు దేశ ప్రగతికి నిదర్శనమని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో శ్రీరామ జన్మభూమి ఆలయ నిర్మాణం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు దేశ సమైక్యత, సాంస్కృతిక వైభవాన్ని మరింత బలోపేతం చేశాయని తెలిపారు. ఈ సమావేశంలో మేధావులు, వివిధ రంగాల ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన తుమ్మల మురళీధర్ రెడ్డి, మోడీ ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు."సబ్కా సాథ్ -- సబ్కా వికాస్ -- సబ్కా విశ్వాస్ -- సబ్కా ప్రయత్న్" అనే నినాదంతో మోడీ ప్రభుత్వం దేశాన్ని వికసిత భారత్ దిశగా ముందుకు నడిపిస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా కిసాన్ కార్యదర్శి బండారు సత్యనారాయణ,గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

### ప్రధానోపాధ్యాయులు ఖండ్యానాయక్



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య విద్యార్థుల అందుతుందని ఇప్పాయిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖండ్యానాయక్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి రోజూ ఉదయం అల్పాహారం న్యూట్రిషన్ ఫుడ్ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు ఉదయం విద్యార్థులకు ఇడ్లీ పూరి బోండా ఉప్మా అందివ్వడం జరుగుతుందని,అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్య కూడా అందివ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రైవేటు పాఠశాలలో కన్న ప్రభుత్వం పాఠశాలలోనే అన్ని సదుపాయాలు ఉన్నాయని అర్హులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించడం జరుగుతుందని వారు తెలిపారు. అందుకే గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులు మీ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు రెండు జతల దుస్తులు ఉచితంగా అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన విద్య అందిస్తున్నం :ఎంఇఓ మహాదేవ రెడ్డి

**ఆత్మకూరు(ఎం),జూన్ 22/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రారంభించిన ఎంఇఓ మహాదేవరెడ్డి సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన విద్య విద్యార్థులకు అందిస్తూ ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం ప్రభుత్వం అందిస్తుంది. మంచి అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే భోధన ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసులు చేస్తూ విద్యార్థుల తల్లితండ్రులను ఇబ్బంది పెట్టె ప్రైవేట్ పాఠశాలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని వారు తెలిపారు. సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ మూత పడ్డ పాఠశాల మళ్ళీ పూర్వ వైభవం తేవడానికి నేను ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి చాలా శ్రమించాం విద్యార్థులకు మంచి విద్య అందించే విధంగా కృషి చేస్తామని అన్నారు. అనంతరం ఎంఇఓ మహాదేవ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వార్డు మెంబర్లు తల్లితండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు - ప్రాజెక్ట్ స్థాయి సమావేశము



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** జగిత్యాల పట్టణములోని మైనార్టీ కమ్యూనిటీ హాల్ యందు సిడిపిఓ జయప్రద ఆధ్వర్యంలో ప్రాజెక్టు స్థాయి సమావేశము నిర్వహించడం జరిగినది ముఖ్యంగా అమ్మ మాట అంగన్వాడి బాట అని జూన్ నెల నుంచి పూర్వ ప్రాథమిక పాఠశాల కార్యక్రమాల నిర్వహణ కొరకు గాను సమావేశం నిర్వహించారు. ఈనెల 15 నుంచి యధావిధిగా ప్రతిరోజు అంగన్వాడి కేంద్రాలు ఉదయం తొమ్మిది నుండి సాయంత్రము నాలుగ వరకు వారి యొక్క కృత్యములు ప్రణాళిక ప్రకారంగా ప్రత్యక్ష అనుభవాలతో ఆటపాటలతో అంగన్వాడి కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలోని తల్లిదండ్రులు పిల్లలని అంగన్వాడి కేంద్రంలో నమోదు చేయాలని అంగన్వాడీ టీచర్ల ద్వారా పిలుపునిచ్చారు .డి డబ్ల్యూ ఓ భాస్కర్ సార్ మాట్లాడుతూ ఈ మాసం నుండి వర్షాలు సీజన్ మొదలైంది కావున అపరిశుభ్రత వలన ఈగల దోమల వలన అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది అని తెలిపారు. అంగన్వాడి కేంద్రము మరియు పరిసరాల పరిశుభ్రతపై అంగన్వాడీ టీచర్లకు తెలియజేశారు .అలాగే న్యూట్రి గార్డెన్ కూడా ప్రతి అంగన్వాడి కేంద్రంలో పెంచాలని, పిల్లలకి పచ్చని ఆకుకూరలు ఆహారంలో ఉంచాలని తెలిపారు. 17 వ వార్డు కౌన్సిలర్ కాజా కామాలుద్దీన్ గారు ,16 వార్డు కౌన్సిలర్ రాజ్ కుమార్,34వ వార్డ్ కౌన్సిలర్ ఆయుబ్ ఖాన్ గారు డి డబ్ల్యూ ఓ భాస్కర్ అంగన్వాడి పిల్లలకు దుస్తుల పంపిణీ చేశారు. తర్వాత అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆడెపు భాస్కర్ 17 వ వార్డు కౌన్సిలర్ కాజా కమాలుద్దీన్ ,16 వ వార్డు కౌన్సిలర్ రాజుకుమార్ ,34 వ వార్డు కౌన్సిలర్ ఆయుభ్ ఖాన్,ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓ జయప్రద, ఏ సి డి పి ఓ రాజశ్రీ ,సూపర్వైజర్స్ మమత,పద్మావతి, పవిత్ర , కవితరాణి,అనూహ్య, షైనీ మాధ్యూ, శ్రీలక్ష్మి, స్వరూప, నిర్మల,రాధ, లావణ్య భాగ్యలక్ష్మి,ప్రాజెక్టు స్థాయిలో ఉన్న 12 సెక్టార్ల అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు

## కొలనుపాక శ్రీ సోమేశ్వర ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా

# అభివృద్ధి చేస్తాం: మంత్రి జూపల్లి కృష్ణారావు




**ఆత్మకూరు(ఎం),జూన్22/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాకలోని ప్రాచీన,చారిత్రాత్మక ప్రాధాన్యత కలిగిన శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి కలిసి దర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు, వేద పండితులు మంత్రికి, ప్రజా ప్రతినిధులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అక్కడే ఉన్న వీరనారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించి ఆ ఆలయానికి పూర్వ వైభవం తీసుకుని రావాలని మంత్రిని కోరారు. వారు ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలను పరిశీలించి ఆలయ అభివృద్ధి అవసరాలపై అధికారులతో చర్చించారు. దర్శనం అనంతరం నిర్వహించిన సమావేశంలో కొలనుపాక శ్రీ సోమేశ్వర ఆలయాన్ని రాష్ట్రంలో ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆలయ పరిసరాల సుందరీకరణ, రహదారి సౌకర్యాల మెరుగుదల, పార్కింగ్, విశ్రాంతి గదులు, తాగునీటి సదుపాయాలు, పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.

# బాబుల్ రెడ్డి నగర్ ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల సందడి

### మొత్తం 82 మంది విద్యార్థుల నూతన ప్రవేశాలు

### ప్రభుత్వ విద్యపై నమ్మకం ఉంచాలి: ప్రధానోపాధ్యాయిని అనిత



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నూతన ప్రవేశాల (అడ్మిషన్ల) సందడి నెలకొంది. ఈ విద్యాసంవత్సరానికి గాను ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో మొదట చేరిన 10 మందితో పాటు, మిగతా తరగతుల్లో మరో 72 మంది.. మొత్తంగా 82 మంది విద్యార్థులు నూతనంగా ప్రవేశాలు పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనిత మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయికి దీటుగా నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకం వంటి అనేక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తోందని వివరించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఉంచి తమ పిల్లలను పెద్ద సంఖ్యలో చేర్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది విద్యార్థులు ప్రవేశాలు పొందేలా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినోద్ కుమార్, విజయేశ్వరి, భారతి,గుత్తి జ్యోతి నేత, అయ్యమ్మ, ఆశియా పాల్గొన్నారు.

# చిన్నారుల భవిష్యత్తుకు తొలిమెట్టు అంగన్‌వాడీ కేంద్రాలు: ఎస్. వెంకటేష్ కురుమ

### ఘనంగా 'అమ్మ మాట - అంగన్‌వాడీ బాట' కార్యక్రమం.. చిన్నారులకు అక్షరాభ్యాసం, ఉచిత సామాగ్రి పంపిణీ



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** చిన్నారుల విద్యాభివృద్ధికి మరియు ఉజ్వల భవిష్యత్తుకు అంగన్‌వాడీ కేంద్రాలే తొలిమెట్టు అని కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ కురుమ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం, శేరిలింగంపల్లి ప్రాజెక్ట్ - మైలార్‌దేవ్‌పల్లి సెక్టార్ పరిధిలోని మార్కండేయ నగర్-1 (వడ్డెర బస్తీ), ఆదర్శనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో "అక్షరాభ్యాసం", "అమ్మ మాట - అంగన్‌వాడీ బాట" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారులకు సాంప్రదాయ బద్ధంగా అక్షరాభ్యాసం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ కురుమ మాట్లాడుతూ.. బాల్యంలోనే పిల్లలకు మంచి సంస్కారం, విద్యాబుద్ధులు నేర్పించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని నిర్వాహకులను కోరారు.

కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ఉచిత యూనిఫారాలు పంపిణీ చేశారు. అలాగే దాతల సహకారంతో సేకరించిన పలకలు, చాక్‌పీసులు, చాపలు, నీటి బిందెలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అంగన్‌వాడీ కేంద్రానికి, పిల్లలకుఅందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పద్మజా, రూప, అంగన్‌వాడీ టీచర్ జంపుల సంగీత, సహాయకురాలు జయమ్మ పాల్గొన్నారు. అలాగే కేంద్రానికి అవసరమైన పలకలు, చాప, బిందెలను సమకూర్చిన దాత, స్థానిక నాయకులు జంపుల భాగవాన్ దాస్, ఉపల్ శ్రీను (కురుమ), మల్లేష్, వెంకటయ్య, కృష్ణ, రవి, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...

# మూసీ పరివాహక ప్రాంతంలో స్కూల్ భవనం కూల్చివేత

### గడువు ముగియకముందే చర్యలంటూ నిర్వాహకుల ఆవేదన



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** నార్సింగి సర్కిల్ నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో మచిలేశ్వర దేవాలయం సమీపంలోని మూసీ నది పరివాహక ప్రాంతంలో ఉన్న "ది బాంబిని క్రీక్ -- ఎ నేచర్ ఇన్‌స్పైర్డ్ ఫ్రీ స్కూల్" భవనాన్ని గండిపేట రెవెన్యూ అధికారులు సోమవారం కూల్చివేతలు నిర్వహించారు. గండిపేట్ ఎమ్మార్వో శ్రీనివాస్ మాట్లాడుతూమూసీ నదిని ఆనుకుని నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించిన అధికారులు అక్రమ నిర్మాణాల తొలగింపు కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కూల్చివేతల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నార్సింగి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసుల భద్రత మధ్య రెవెన్యూ సిబ్బంది కూల్చివేత పనులను కొనసాగించారు.అయితే అధికారుల చర్యలపై స్కూల్ నిర్వాహకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తమకు శుక్రవారం రాత్రి నోటీసులు అందజేసి జూలై 3వ తేదీ వరకు గడువు ఇచ్చారని, ఆ గడువు ముగియకముందే కూల్చివేతలు చేపట్టడం అన్యాయమని ఆరోపించారు.పాఠశాలలో సుమారు 250 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, వారి విద్యాభవిష్యత్తును పరిగణనలోకి తీసుకోకుండా చర్యలు తీసుకోవడం బాధాకరమని నిర్వాహకులు పేర్కొన్నారు. కూల్చివేతల కారణంగా చిన్నారుల చదువులకు అంతరాయం కలిగే ప్రమాదం ఉందని, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు స్పందించాలని కోరారు.మరోవైపు, మూసీ పరివాహక ప్రాంతంలో అక్రమ నిర్మాణాల తొలగింపు ప్రక్రియను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, నిబంధనల మేరకే చర్యలు తీసుకుంటున్నామని రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పాల్గొన్న పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.....



# చిన్నారుల భవిష్యత్‌కు బంగారు బాట..

### బాబుల్‌రెడ్డి నగర్‌లో ప్రథమ్ సంస్థ అభ్యాస అంచనా కార్యక్రమం

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** చిన్నారులలోని ప్రతిభను గుర్తించి, వారి విద్యా వికాసానికి మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో మహిళా శిశు సంక్షేమ శాఖ శేరిలింగంపల్లి ప్రాజెక్టు పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి సెక్టార్‌లో బాబుల్‌రెడ్డి నగర్-2 అంగన్‌వాడీ కేంద్రంలో ప్రథమ్ సంస్థ ఆధ్వర్యంలో అభ్యాస అంచనా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అంగన్‌వాడీ టీచర్ల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారుల భాషా నైపుణ్యాలు, గణిత సామర్థ్యాలు, ఆలోచనా శక్తి, అవగాహన స్థాయిలను వివిధ పద్ధతుల ద్వారా అంచనా వేశారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమం అంతటా పిల్లలు చురుకుదనంతో పాల్గొనడం విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మ మాట్లాడుతూ, చిన్నారుల అభ్యాస స్థాయిలను నిరంతరం పరిశీలించడం ద్వారా వారి అభివృద్ధికి అవసరమైన ప్రత్యేక చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. బాల్యంలోనే సరైన విద్యా పునాది ఏర్పడితే భవిష్యత్తులో వారు ఉన్నత లక్ష్యాలను సాధించగలరని పేర్కొన్నారు.ప్రథమ్ సంస్థ మాస్టర్ ట్రైనర్ హిమ బిందు మాట్లాడుతూ, ప్రతి చిన్నారిలో ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుందని, ఆ ప్రతిభను గుర్తించి వెలికితీ యడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పిల్లల నేర్చుకునే సామర్థ్యాలను అంచనా వేసి, వారికి అవసరమైన విద్యా సహాయాన్ని అందించడం ద్వారా వారి భవిష్యత్తును మరింత మెరుగుపరచవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమం లో అంగన్‌వాడీ టీచర్లు అనిత, వృద్ధి, లక్ష్మి, రత్న, సంగీత తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేక ప్రాణంపోయింది..

## బైక్ అదుపుతప్పి బట్టల వ్యాపారి మృతి

### మునుగోడులో విషాద ఛాయలు

### గూడపూరు పాఠశాల సమీపంలో ప్రమాదం





**మునుగోడు క్రైమ్ మిర్రర్, జూన్ 22:** ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడటంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన విషాద ఘటన సోమవారం మునుగోడు మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మునుగోడుకు చెందిన బట్టల వ్యాపారి బండారు రఘు తన వ్యక్తిగత పని నిమిత్తం ద్విచక్రవాహనంపై నల్లగొండకు వెళ్లి,పని ముగించుకుని తిరిగి మునుగోడుకు వస్తున్న క్రమంలో గూడపూరు శాంతినికేతన్ పాఠశాల సమీపాన బైక్ అదుపుతప్పి కింద పడిపోయిండు. ఈ ప్రమాదంలో రఘు తలకు తీవ్ర గాయాలై, రక్తస్రావం కావడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

**హెల్మెట్ ఉంటే బతికేవాడు..**

ప్రమాదం జరిగిన సమయంలో రఘు తలకు హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాపాయం తప్పేదని స్థానికులు, పోలీసులు అభిప్రాయపడ్డారు. హెల్మెట్ లేకపోవడం వల్లే తలకు బలమైన గాయం తగిలి ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

**మునుగోడులో విషాదం:**

అందరితో ఎంతో కలివిడిగా, స్నేహపూర్వకంగా ఉండే బట్టల వ్యాపారి రఘు అకాల మరణంతో మునుగోడులో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన మరణవార్త స్థానికులను తీవ్రంగా కలచివేసింది.ప్రతి ఒక్కరూ ద్విచక్రవాహనాలపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నిర్లక్ష్యం వహిస్తే ఇలాంటి ప్రాణసంకటాలు ఎదురవుతాయని పోలీసులు ఈ సందర్భంగా సూచించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కాలనీలో ప్రహారి గోడ నిర్మించి ప్రమాదాలు నివారించాలని జోనల్ కమీషనర్ కు వినతి

**కూకట్ పల్లి, జూన్ 22 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ అంబేద్కర్ నగర్ కాలనీ కి ప్రక్కనే ఉన్న పిజెఆర్ నగర్ లో వాంబే పథకంలో భాగంగా నిర్మించిన ఇండ్లు సుమారు 15 అడుగుల కింది భాగంలో ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, సమస్యను పరిష్కరించడానికి ప్రహరీ గోడ నిర్మించాలని అంబేద్కర్ నగర్ కాలనీవాసులు సోమవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ ను కలిసి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా 15 అడుగుల లోతట్టు ప్రాంతంలో ( కింది భాగంలో ) ఉండడంతో చిన్నారులు ప్రమాదాల బారిన పడుతున్నారని సమస్యను తెలియజేస్తూ అంబేద్కర్ నగర్ కాలనీవాసులు జోనల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులుగోపాస్ రవీందర్, కే.దేవయ్య లు మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ కాలనీ కి ప్రక్కనే ఉన్న పిజెఆర్ నగర్ వాంబే పథకంలో భాగంగా నిర్మించిన ఇండ్లు సుమారు 15 అడుగుల కింది భాగంలో ఉండడంతో చిన్న పిల్లలు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు కాలనీల మధ్యలో కొంత భాగం వరకు ప్రహరి నిర్మాణం



చేపట్టిన అధికారులు సుమారు 200 ఫీట్ల వరకు ఎటువంటి ప్రహరి నిర్మించలేదన్నారు. దీంతో అంబేద్కర్ కాలనీలో గత కొన్ని రోజుల క్రితం ఓ బాలుడు ఆడుకుంటూ కింద పడటంతో బాలుడికి తీవ్ర గాయాలు అయ్యాయన్నారు. రెండు కాలనీల ఎత్తులో వ్యత్యాసం ఉండటంతో చిన్నారులు బయటకు వెళ్లి ఆడుకునే వీలు లేకుండా పోయిందని, చిన్నారులు ఎక్కడ కింద పడిపోతారెమో అనే భయంతో తల్లిదండ్రులు బయటకు పంపించాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందని



కానీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు కాలనీల మధ్య ప్రహరి గోడను నిర్మాణం చేపట్టడమో, లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేయడమో చేయాలని జోనల్ కమిషనర్ కు కోరినట్లు కాలనీవాసులు తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలని గతంలో చాలాసార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చిన్నారులు ప్రమాదాల బారిన పడకుండా ఉన్నతాధికారులు త్వరితగతిన సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు.



# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

**బిజెపి పార్టీ జిల్లా కన్వీనర్ ప్రహ్లాద రావు**

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** ప్రతి ఒక్కరూ జీవితంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని వికారబా జిల్లా బిజెపి పార్టీ కన్వీనర్ కరణం ప్రహ్లాద రావు సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని వివేకానంద జూనియర్ కళాశాల ఆవరణంలో సోమవారం బిజెపి పార్టీ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడాలంటే మొక్కలు నాటాలని నేటి మొక్కలే రేపటి మహా వృక్షాలు అవుతాయని వారు పేర్కొన్నారు. చెట్లు నాటడం వల్ల వాతావరణంలో కాలుష్యాన్ని కూడా కాపాడవచ్చని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో దిశా అడ్వైజర్ కమిటీ నెంబర్ మాజీ సర్పంచ్ డాక్టర్ జానకిరామ్ చవాన్, బిజెపి పార్టీ అడ్వైజర్ కమిటీ మెంబర్ గాదే మైపాల్, బిజెపి పార్టీ కుల్కచర్ల మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్, స్థానిక సంస్థల మండల కోఆర్డినేటర్ గాదె మల్లేష్, ఉపాధ్యక్షులు కొండ అంజి, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయులు, రామకృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వండి....మేడ్చల్ కలెక్టర్ కు విజ్ఞప్తి

**కూకట్ పల్లి, జూన్ 22 (క్రైమ్ మిర్రర్) :** జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి వారందరికీ అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా జర్నలిస్టుల ప్రతినిధుల బృందం మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా అర్బన్ జిల్లా కావడం వల్ల ప్రధాన పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలలో ప్రతి మండలంలో ఇద్దరు కంటే ఎక్కువ మంది విలేకరులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అక్రిడిటేషన్ జీవో 252 మేరకు మండలానికి ఒకే అక్రిడిటేషన్ ఇచ్చే అవకాశం ఉండడంవల్ల ఇతరులు నష్టపోయే ప్రమాదం ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధాన పత్రికల్లో



పని చేస్తున్న జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా సంస్థల నుంచి ఇచ్చిన సిఫార్సు లేఖలలో పేర్లు కలిగి ఉండి జీవో మేరకు అర్హులు కాని వారిని గుర్తించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా జిల్లా జర్నలిస్టులందరికీ న్యాయం చేసిన వారు అవుతారని కలెక్టర్ ను కోరారు.

**సానుకూలంగా స్పందించిన కలెక్టర్**

జిల్లాలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల అంశంలో అన్యాయం జరగకుండా చూస్తామని కలెక్టర్ మను చౌదరి స్పష్టం చేశారు. జర్నలిస్టుల బృందం చేసిన విజ్ఞప్తి మేరకు సాధ్యాసాధ్యాలను పరిశీలించి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రవిచంద్ర, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు రామారావు, రవీందర్, రామకృష్ణ, బాల్ రెడ్డి, సునీల్, శ్రీరాములు, రచ్చ శ్రీనివాస్, హనుమంత రెడ్డి, యూనియన్ జిల్లా నాయకులు భూపాల్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరగనున్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

**కార్యకర్తలకు పిలుపునిచ్చిన బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా**

**కూకట్ పల్లి, జూన్ 22 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఉదయం 9 గంటలకు మియాపూర్ నరేన్ గార్డెన్ లో జరుగు బి ఆర్ యస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని ఈ సమావేశానికి అతిథి లు గా మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ లు శంబిపూర్ రాజు, కె. నవీన్ కుమార్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి లు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, రాష్ట్ర నాయకులు హాజరవుతారని ఆయన తెలిపారు. కావున నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు, అనుబంధ సంస్థల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




# కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో ప్రజల్ని మోసం చేసింది

**కెసిఆర్ హయాంలో నిరుపేదలకు లాటరీ పద్ధతి ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాం**

**ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ఎక్కడ ఇబ్బందులు తలెత్తిన ఊరుకునే ప్రసక్తే లేదు**

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**


**కూకట్ పల్లి, జూన్ 22 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ఎక్కడ ఇబ్బందులు తలెత్తిన ఊరుకునే ప్రసక్తే లేదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లాకు సంబంధించిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, వివేక్, మల్లారెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మర్రి లక్ష్మారెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు.. కలెక్టర్ మను చౌదరిని కలిసి అర్హులైన డబుల్ బెడ్ రూమ్ లు నిరుపేదలకు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కి రెండున్నర సంవత్సరాలు కాలం గడిచిందని.. ఇప్పటికీ నగరంలో ఒక్క ఇల్లు అంటే ఒక్కటి కూడా నిర్మించలేదని, 420 హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేసిందని, తులం బంగారం, మహిళలకు 2500 ఇలా అనేక అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరుచుకుని ప్రజల పక్షాన ఉండాలని, దీనంతటిని కూడా ప్రతి ఒక్కరూ గమనిస్తూనే ఉన్నారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఎంతో పారదర్శకంగా



నిరుపేదలైన అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లాటరీ పద్ధతి ద్వారా అందించామని.. మిగిలిన ఇళ్లను కాంగ్రెస్ తొత్తులకు కేటాయిస్తున్నారని.. ఎవరైతే అసలు లబ్ధిదారులు ఉన్నారో వారికి అందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.. కచ్చితంగా నిరు పేదలు ఎవరైతే ఉన్నారో అర్హులందరికీ డబుల్ బెడ్ రూములు కేటాయించాలని 20 లక్షలు ఇల్లు ఇచ్చి ఓట్లు అడుగుతామన్న కాంగ్రెస్ సర్కారు ఎక్కడ ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ మేలుకోవాలని, అభివృద్ధికి, సంక్షేమ పథకాలకి ప్రజలకు ఎక్కడ ఇబ్బందున్నా కూడా ఊరుకునే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం..

**సైబరాబాద్ క్రైమ్ మిర్రర్ :** నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రధానకార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో అవగాహన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ అడ్మినిస్ట్రేషన్ డీసీపీ టి. అన్నపూర్ణ, క్రైమ్ డీసీపీ ముత్యం రెడ్డి, సైబర్ క్రైమ్స్ డీసీపీ సాయి మనోహర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రభుత్వం, పోలీసు శాఖ వివిధ విభాగాల సమన్వయంతో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలని సూచించారు. అలాగే సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు తమ పరిధిలో పాఠశాలలు, కళాశాలలు, యువజన సంఘాలు మరియు ప్రజలతో కలిసి డ్రగ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించి, డ్రగ్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**



**కూకట్ పల్లి, జూన్ 22 (క్రైమ్ మిర్రర్) :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి కానుక -- ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం కేపీహెచ్‌బీ కాలనీలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, గ్యాస్ సిలిండర్, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులను మహిళలకే కేటాయించారన్నారు. ప్రతి నియోజకవర్గంలో సుమారు 70 వేల మంది మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా ఈ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి,పిడికిటి గోపాల్ చౌదరి, కిలారు శ్రీనివాస్, బాబు, రంగమోహన్, రజిత, కల్పన, వాణి, సుజాత,వనజ, జ్యోతి, రజిని, మైఖేల్,బాబ్జి, రమణ, వాసు, బొచ్చు మల్లీ, తమ్మినేని ప్రవీణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగార్జున కాలనీలో విద్యుత్ సంక్షోభం.. మాజీ కార్పొరేటర్ చొరవతో పునరుద్ధరణ

**షార్ట్ సర్క్యూట్‌తో మంటలు.. రాత్రికిరాత్రే సమస్య పరిష్కరించిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

**బాలానగర్, జూన్ 22 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని నాగార్జున కాలనీలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో విద్యుత్ స్తంభాలపై ఉన్న వైర్లలో షార్ట్ సర్క్యూట్ ఏర్పడి భారీగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో కాలనీలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయి, రాత్రి నుంచి ఉదయం వరకు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో సమస్య తీవ్రతను గమనించిన కాలనీ వాసులు వెంటనే మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న వెంటనే ఆయన సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి సమస్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కాలనీలో నెలకొన్న విద్యుత్ అంతరాయాన్ని అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. మాజీ కార్పొరేటర్ విజ్ఞప్తికి స్పందించిన అధికారులు వెంటనే సిబ్బందిని



పంపించి మరమ్మతు పనులు చేపట్టారు. పలు గంటల పాటు కొనసాగిన మరమ్మతుల అనంతరం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి కాలనీ ప్రజలకు ఉపశమనం కల్పించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ పాతబడిన విద్యుత్ వైర్ల కారణంగానే ఇటువంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాత వైర్ల స్థానంలో నాణ్యమైన కొత్త కేబుళ్లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. దీనిపై అధికారులు కూడా సానుకూలంగా స్పందించి త్వరలోనే కేబుల్ మార్పిడి పనులు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సమస్య తలెత్తిన వెంటనే స్పందించి, అధికారులతో సమన్వయం చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధ రించడంలో కీలక పాత్ర పోషించిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ ప్రతినిధులు సలావుద్దీన్, సుధాకర్, సురేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను సాధించాలి: డీసీపీ ఎ. భాస్కర్ పిలుపు



**మంచిర్యాల జూన్ 22 (క్రైమ్ మిర్రర్):** యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల (డ్రగ్స్) వంటి అలవాట్లకు దూరంగా ఉండి, తమ భవిష్యత్తును బంగారుమయంగా మార్చుకోవాలని, ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విశ్వశాంతి కేరళ స్కూల్‌లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ ఎ. భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, నేటి యువత దేశానికి వెన్నెముక అని, అలాంటి వారు తెలిసో తెలియకో డ్రగ్స్ బారిన పడి తమ విలువైన జీవితాలను, కుటుంబాల ఆశలను నాశనం చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలను, సమాజంపై వాటి దుష్పరిణామాలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలు మరియు వాటి దుష్పరిణామాలపై పాఠశాల విద్యార్థులు గీసిన వైవిధ్యభరితమైన చిత్రాలను డీసీపీ భాస్కర్ ఆసక్తిగా పరిశీలించారు. డ్రగ్స్ మహమ్మారిపై విద్యార్థులు తమ చిత్రాల ద్వారా ప్రదర్శించిన సామాజిక అవగాహనను ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ అధికారులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలానగర్ జెడ్పీ హైస్కూల్‌లో మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలు.. 'సే నో టు డ్రగ్స్': సీఐ నర్సింహా రాజు పిలుపు

**బాలానగర్, జూన్ 22 (క్రైమ్ మిర్రర్):** మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రతి ఏటా జూన్ 26న 'అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని' ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జూన్ చివరి వారంలో ప్రత్యేకంగా 'మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలు' నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా, సోమవారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, యువతకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులందరితో 'సే నో టు డ్రగ్స్' (ఖ్రుఎ చీశ్ శీ ఐతీబస్త్రం) అంటూ ప్రతిజ్ఞ చేయించారు.

**డ్రగ్స్‌పై కలిసికట్టుగా యుద్ధం చేయాలి: సీఐ నర్సింహా రాజు**

ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ, మాదకద్రవ్యాల మహమ్మారిని అంతమొందించేందుకు ప్రజలు, విద్యార్థులు పోలీస్ యంత్రాంగంతో చేతులు కలిపి యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. "ప్రస్తుత సమాజంలో ఎంతోమంది యువత డ్రగ్స్ బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్ అనే వ్యసనం కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాదు, ఆ వ్యక్తి నమ్ముకున్న పూర్తి కుటుంబాన్ని రోడ్డున పడేస్తుంది." అని ఆవేదన వ్యక్తం చేశారు.



**నిశ్శబ్దంగా నశిస్తున్న జీవితాలు:** ఇది కేవలం ఒక వ్యక్తిగత వ్యసనం కాదని, అంతర్జాతీయ సమస్యగా మారి నిశ్శబ్దంగా సమాజాన్ని బలహీనపరుస్తోందని సీఐ ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ వల్ల శారీరకంగా, మానసికంగా మరియు సామాజికంగా కోలుకోలేని శాశ్వత నష్టం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సమాజంలో గంజాయి లేదా డ్రగ్స్‌కు సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే 'డయల్ 100' కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఈ వినూత్న అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ వినోద్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ జ్యోతి, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## అకాంప్లిష్ అకాడమీలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు




**గండిపేట్ (క్రైం మిర్రర్):** శంషాబాద్‌లోని అకాంప్లిష్ అకాడమీలో సోమవారం పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. అకాంప్లిష్ అకాడమీ చైర్మన్ డి.బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో డీసీపీ రాజేష్, ఏసీపీ శ్రీకాంత్, ఎస్‌హెచ్‌వో బి.సంజీవ్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలు, యువత దాని ఉచ్చులో పడకూండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వామనాలను పడితే ప్రమాదాలు జరుగుతాయన్నారు. సోషల్ మీడియా దుర్వినియోగం, పాస్‌వర్డ్ భద్రత, వ్యక్తిగత సమాచారం గొప్యత గురించి విద్యార్థులకు పలు సూచనలు చేశబుూరు. మొబైల్ ఫోన్లను విద్యా ప్రయోజనాలకు వాడడం, అతిగా వినియోగించడం వల్ల కలిగే దుష్ప్రబావాలను తెలుసుకోవాలన్నారు. ఫోన్‌లకు వచ్చే ఓటీపీ మోసాలు, ఫేక్ లింక్‌లను ఓపెన్ చేయవద్దు అన్నారు. ఆన్‌లైన్ లావాదేవీల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమాజాంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, డ్రగ్ బెడద గురించి విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజ్‌లు వచ్చినా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ విద్యార్థులు, సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.



## సేద్యం చేసుకుంటున్న వ్యవసాయ భూములను ఆన్లైన్ చేసి డిజిటల్ పాస్ బుక్స్ ఇప్పించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన రైతులు

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 22(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల రాచకొండ రెవిన్యూలో సర్వేనెంబర్ 192/1 పల్లగట్టు తండా, ఐదోనెలతండ కు చెందిన రైతుల భూములను మునుగోడు శాసనసభ్యుల కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు ఉమ్మడి సర్వే చేయించి హద్దులు నిర్ధారణ చేసి రైతుల భూముల్లో ఫారెస్ట్ భూముల వివాదము తొలగినందున రైతులందరికీ న్యాయం చేసే విధముగా జాయింట్ సర్వే ఆధారంగా కబ్జాలో ఉంది సేద్యం చేస్తున్న రైతులందరికీ డిజిటల్ పాస్ బుక్స్ ఇవ్వాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం ఇవ్వనైనది. రైతులు పూర్వకాలము నుండి సేద్యం చేసుకుంటున్న వ్యవసాయ భూములను ఆన్లైన్ చేసి డిజిటల్ పాస్ బుక్స్ ఇప్పించి ప్రభుత్వపరంగా వచ్చే అనేక సబ్సిడీలను పొందే విధంగా నాకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ని కోరమైనది. వెంటనే స్పందించి ఎమ్మెల్యే కలెక్టర్ కి ఆదేశించడం జరిగింది. రైతు సమస్యలను



పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని కోరనైనది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కరెంటోతు శ్రీనివాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మందు గుల బాలకృష్ణ,మాజీ సర్పంచ్ లు, దోనూరు జైపాల్ రెడ్డి,బానోతు కిషన్ నాయక్,కత్రోతు సాగర్ నాయక్,మండల కాంగ్రెస్ నాయకులు కరంటోతు శ్రీరామ్ నాయక్ ,రైతులు కేలోతు బాలా నాయక్,రమావత్ బోజ నాయక్,రామావత్ సక్రు, కేలోత్ భీమా,కేలోతు రాజు, కేలోత్ వస్త్రం వాడితే భీమా కెలోతు జాను,కెలోతులక్కు తదితరులు పాల్గొన్నారు.

## జైపూర్ పోలీస్ స్టేషన్‌లో డీసీపీ ఆకస్మిక తనిఖీ

**మంచిర్యాల జూన్ 22 (క్రైమ్ మిర్రర్):** మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ సోమవారం జైపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం స్టేషన్‌కు చేరుకున్న ఆయన ముందుగా రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న బాధితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులపై వెంటనే చట్టపరిధిలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ భూమేష్‌కు సూచించారు. రిసెప్షన్ రికార్డులను పరిశీలించిన డీసీపీ వాటి నిర్వహణ, పనితీరుపై ఆరా తీశారు. అనంతరం స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలు, వారి బాధ్యతల గురించి తెలుసుకున్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు వారిపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులు, నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తుగా చేపడుతున్న చర్యలపై ఎస్ఐతో చర్చించారు. ఈ సందర్భంగా శాఖాపరమైన సమస్యలు ఏమైనా ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా స్పందించాలని, బాధితులకు మెరుగైన సేవలు అందించాలని డీసీపీ సూచించారు.








## రాజేంద్రనగర్--అత్తాపూర్ మహిళలకు ఇందిరమ్మ చీరలను ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ చేతుల మీదుగా పంపిణీ

### మహిళల సంక్షేమానికి పెద్ద పీట

### ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ మరియు అత్తాపూర్ సర్కిళ్లకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . రాయల్ హయత్ కన్వెన్షన్‌లో జరిగిన ఈ కార్యక్ర మానికి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా కమిషన్ సభ్యురాలు ఎ. సదాలక్ష్మి, డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి పాల్గొని మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్లు యుగంధర్ రెడ్డి, స్వాతి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు లక్ష్మణ్, విజయ్, విజయేందర్, ఉపేందర్, రేణుక, రిసోర్స్ పర్సన్స్‌తో పాటు స్వయం సహాయక సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల అధ్యక్షుడుగా బీమనపల్లి సైదులు

మునుగోడు క్రైమ్ మిర్రర్: మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా కిష్టాపురం గ్రామానికి చెందిన బీమనపల్లి సైదులు రెండవసారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలి: కామన్ ప్లాట్‌ఫామ్ ఎన్జీవో వినతి



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రంగారెడ్డి జిల్లాలోని పెట్రోల్ బంకులు, ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలు, రేషన్ దుకాణాల్లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ, పారదర్శకత మరియు ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను బలోపేతం చేయాలని కామన్ ప్లాట్‌ఫామ్ (ఎన్జీవో) ప్రతినిధి క్రాంతి వర్మ కోరారు. ఈ మేరకు సరూర్‌నగర్ సర్కిల్-3 అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్ వి. పుల్లయ్యకు, జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా కలెక్టర్, లీగల్ మెట్రాలజీ శాఖ కంట్రోలర్ మరియు పౌర సరఫరాల శాఖ కమిషనర్‌లకు వినతిపత్రం సమర్పించారు. పెట్రోల్ బంకుల్లో వినియోగదారుల హక్కుల బోర్డులు, ఉచిత సేవల వివరాలు, ఫిర్యాదు వ్యవస్థ సమాచారాన్ని తప్పనిసరిగా ప్రదర్శించాలని కోరారు. ఎల్పీజీ గ్యాస్ డోర్ డెలివరీ పేరుతో అదనపు వసూళ్లను పూర్తిగా అరికట్టి, ప్రతి ఏజెన్సీ వద్ద స్పష్టమైన సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. రేషన్ షాపుల్లో ధరల జాబితా, స్టాక్ వివరాలు, కోటా సమాచారం, వినియోగదారుల హక్కులను ప్రదర్శించడంతో పాటు తక్కువ తూకం, అక్రమ వసూళ్లు, సరుకుల నిరాకరణ వంటి చర్యలను అడ్డుకోవాలని కోరారు. ప్రతి పెట్రోల్ బంక్, గ్యాస్ ఏజెన్సీ, రేషన్ షాపులో కంప్లైంట్ బాక్సులు, ఫిర్యాదు నంబర్లతో కూడిన ప్రజా ఫిర్యాదు బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే లీగల్ మెట్రాలజీ శాఖ ద్వారా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులను నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే వ్యవస్థను అమలు చేయాలని కోరారు. ప్రజల హక్కుల పరిరక్షణ ప్రభుత్వ అధికారుల బాధ్యత అని పేర్కొంటూ జిల్లా వ్యాప్తంగా వినియోగదారుల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని క్రాంతి వర్మ విజ్ఞప్తి చేశారు.

# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

10 మంగళవారం 23-6-2026




**మాజీ మేయర్ మహేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు.. శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్**

గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ): రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ మాజీ మేయర్ మహేందర్ గౌడ్ జన్మదినం సందర్భంగా మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ ప్రజాసేవలు, సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడుతూ ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఠాకూర్ , మస్తాన్ అలీ షఫీ , ఉస్మాన్ , రాజు యాదవ్ మరియు కాలనీ సభ్యులు పాల్గొని మహేందర్ గౌడ్ కి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## గుప్తనిధుల తవ్వకాలు.. ఇద్దరి అరెస్ట్




మంచిర్యాల, జూన్ 22 (క్రైమ్ మిర్రర్) : మంచిర్యాల పట్టణంలోని ఏసీసీ క్వారీ సమీపంలో ఉన్న దుర్గామాత ఆలయం వద్ద గుప్తనిధుల కోసం అక్రమంగా తవ్వకాలు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, పోలీసు సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో ఆలయ ప్రాంగణంలో అనుమానాస్పదంగా తవ్వకాలు జరుగుతున్నట్లు గుర్తించారు. వెంటనే అక్కడికి చేరుకుని చాకచక్యంగా వ్యవహరించి కొమరం పవన్ కళ్యాణ్ (26), జాడి బద్దిరాజు (42)లను పట్టుకున్నారు. ప్రాథమిక విచారణలో వారు ఆలయ ప్రాంగణంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరుపుతున్నట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ వెల్లడించారు

## మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలి

**అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి**




మందమర్రి, జూన్ 22 (క్రైమ్ మిర్రర్) : అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం (జూన్ 26) సందర్భంగా మందమర్రి పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలో మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణ లక్ష్యంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, కుటుంబ సభ్యులు కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన అవగాహన స్టాల్‌ను మంత్రి సందర్శించి, మాదకద్రవ్యాల నిర్మూలనకు తన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా అవగాహన సందేశంతో సెల్ఫీ తీసుకొని మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారానికి ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమానికి మందమర్రి సీఐ పర్సా రమేష్, ఎస్సై గోపతి నరేష్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొని మాదకద్రవ్యాల నివారణలో ప్రజల పాత్ర, యువత బాధ్యతలు, సమాజ సహకారం అవసరంపై వివరించారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పోలీసులు పిలుపునిచ్చారు.

# భూ కబ్జాదారులపై ఉక్కుపాదం మోపాలి

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి**

**దేవాలయ భూములను కాపాడేందుకు ప్రజలతో కలిసి చివరి వరకు పోరాటం చేస్తాం**



గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ): రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని శంషాబాద్ మున్సిపాలిటీ 119వ డివిజన్ కొత్వాలగూడ గ్రామంలో శ్రీ కట్టమైసమ్మ దేవాలయానికి చెందిన 1 ఎకరం 16 గుంటల భూమి అక్రమ కబ్జాకు గురైందన్న ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. కొత్వాల్ గూడ గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఘటనాస్థలానికి చేరుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి భూమిని పరిశీలించి ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవాలయాల ఆస్తులు భక్తుల విశ్వాసానికి ప్రతీకలు. అలాంటి పవిత్రమైన దేవాదాయ భూములనే కబ్జా చేయడానికి కొందరు ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరం. దేవాలయ భూములకు రక్షణ లేకపోతే సామాన్య ప్రజల భూములకు భద్రత ఎక్కడ ఉంటుంది?" అని ప్రశ్నించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, గతంలో ఈ భూమిని శ్రీ కట్టమైసమ్మ దేవాలయానికి దానం చేసినట్లు ఆధారాలు ఉన్నాయని, అయినప్పటికీ ప్రస్తుతం భూమిపై అక్రమ ఆక్రమణలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి పాత రికార్డులు, దాన పత్రాలు, భూ పత్రాలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. దేవాలయ భూములను కబ్జా చేయాలనుకునే భూ మాఫియాకు బీజేపీ గట్టి హెచ్చరిక ఇస్తోంది. ఎవరు ఎంతటి వారైనా సరే, దేవాదాయ భూముల జోలికి వస్తే సహించేది లేదు. భక్తుల ఆస్తులను కాపాడేందుకు ప్రజలతో కలిసి న్యాయపరమైన, ప్రజా పోరాటాలు చేస్తాం. అవసరమైతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తాం" అని తోకల శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. అక్రమ కబ్జాలు జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, దేవాలయ భూమిని తిరిగి దేవాలయ పరిపాలనకు అప్పగించా లని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమం చేపట్టేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. గ్రామ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, దేవాలయ భూములను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లింగం యాదవ్, కొత్త కాపు రాజు రెడ్డి, మధు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు. దేవాలయ భూములు, వారసత్వ భూములను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యతాన్ని వారు పేర్కొన్నారు. భూములపై ఉన్న వివాదాలకు సంబంధించి రెవెన్యూ, దేవాదాయ శాఖలు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ నిర్వహించాలని అక్రమ కబ్జాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.....

## హైదర్‌గూడలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ



గండిపేట్ (క్రైం మిర్రర్): మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తు ముందుకు సాగాలని బీజేపీ సీనియర్ నాయకులు మోం్ౕర కొమురయ్య అన్నారు. అత్తాపూర్ సర్కిల్ హైదర్‌గూడలో సోమవారం స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్‌పీ రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకులు మోం్ౕర కొమురయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం అమలు అవుతున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ ద్వారా మహిళలకు ఆర్థిక భారం కొంత తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.



## పుప్పాలగూడ ప్రభుత్వ పాఠశాలలో ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల ప్రారంభం

**మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్**

**ఎంఈవో వెంకటేశ్వరరావు**

గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ): నార్సింగి సర్కిల్ మణికొండ పుప్పాలగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎల్‌కేజీ, యూకేజీ (ప్రీ-ప్రైమరీ) తరగతులను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ ఎం ఈ ఓ వెంకటేశ్వరరావులు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంగ్య నాయక్ ఆధ్వర్యంలో ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రారంభించి చిన్నారులకు అవసరమైన పలకలు, విద్యా సామగ్రి మరియు ఇతర ఉపకరణాలను పంపిణీ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అయిన ప్రాథమిక విద్యను బలోపేతం చేయడంలో ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అతిథులు పేర్కొన్నారు. చిన్నారులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పురుషోత్తం, లక్ష్మీనారాయణ, తాజుద్దీన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోలీస్ అకాడమీలో 37వ బ్యాచ్ ఎన్డీపీఎస్ కేసుల దర్యాప్తు కోర్సు ప్రారంభం

**మాదకద్రవ్యాల నియంత్రణలో పోలీసు సామర్థ్యాల పెంపుకు ప్రత్యేక శిక్షణ**





గండిపేట్ (క్రైం మిర్రర్): మాదకద్రవ్యాలు, మానసిక ప్రభావిత పదార్థాల చట్టం కింద నమోదయ్యే కేసుల దర్యాప్తులో పోలీసు అధికారుల నైపుణ్యాలు, చట్టపరమైన అవగాహన, దర్యాప్తు సామర్థ్యాలను మెరుగుపరచే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ అకాడమీలో 37వ బ్యాచ్ ఎన్‌డిపిఎస్ కేసుల దర్యాప్తు కోర్సు సోమవారం ప్రారంభమైంది. ఈ కోర్సు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు 5 వేల మందికి పైగా పోలీసు అధికారులు శిక్షణ పొందడం విశేషం. నాలుగు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బెస్త్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమంలో సిద్ధాంతపరమైన అవగాహనతో పాటు ప్రాయోగిక దర్యాప్తు నైపనుణ్యాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఎన్‌డిపిఎస్ చట్టం, దర్యాప్తు విధానాలు, ఎస్‌వోపిలు, సన్నివేశ ఆధారిత ప్రాక్టికల్ వ్యాయామాలు, డిజిటల్ టూల్స్ వినియోగం, తాజా న్యాయ తీర్పుల పై శిక్షణ అందించనున్నారు. మొదటి రోజు నిర్వహించిన సెషన్‌లో ఎన్‌డిపిఎస్ చట్టంపై సమగ్ర అవగాహన, ఎన్‌డిపిఎస్ కేసుల దర్యాప్తు ఎస్‌వోపి దర్యాప్తులో తప్పనిసరిగా పాటించాల్సిన 25 కీలక దశల చట్టపరమైన అనుసరణ, డాక్యుమెంటేషన్, శాస్త్రీయ దర్యాప్తు విధానాలు అనే అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించారు. ఈ సెషన్లను ఈగల్ ఫోర్సెస్ ఏసీపీనర్సింగ్‌రావు నిర్వహించారు. ఆయన ఎన్‌డిపిఎస్ చట్టంలోని ముఖ్యమైన నిబంధనలను వివరించడంతో పాటు ఈగల్ ఫోర్సెస్ రూపొందించిన తాజా దర్యాప్తు ఎస్‌వోపీను శిక్షణార్థులకు వివరించారు. దర్యాప్తులో జరిగే సాధారణ పొరపాట్లు, చట్టపరమైన జాగ్రత్తలు, విజయవంతమైన అభియోగ నిరూపణకు అవసరమైన అంవాలపై విలువైన సూచనలు అందించారు. ఈ కోర్సులో మొత్తం 60 మంది పోలీసు అధికారులు పాల్గొంటున్నారన్నారు. వీరిలో 14 మంది కానిస్టేబుళ్లు, 15 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 9 మంది ఏఎస్‌ఐలు, 19 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు, ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. శిక్షణార్థులు సెషన్లలో చురుకుగా పాల్గొని మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన తాజా దర్యాప్తు విధానాలపై అవగాహన పెంపొందించుకున్నారు. ఈ శిక్షణలో అకాడమీ ఇండోర్ ఫ్యాకల్టీ, పోలీస్, లా, ప్రాసిక్యూషన్, ఫోరెన్సిక్ విభాగాల సభ్యులు పాల్గొన్నారు. అదనంగా అసిస్టెంట్ డైరెక్టర్ నాగేశ్వరరావు, నరహరి, డీఎస్‌పీలు సతీష్‌కుమార్, జ్ఞానేంద్రరెడ్డి, ఆదూరి శ్రీనివాసరావు, సందీప్‌రెడ్డి, భాస్కర్, రామారావు దేవరెడ్డి, లా ఫ్యాకల్టీ వరలక్ష్మి, డాక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కోర్సుకు డైరెక్టర్‌గా ధనజ వ్యవహరించారు.

## మోకిలా లేఅవుట్ ప్రాజెక్టు స్థలం ప్రీ బిడ్ సమావేశం విజయవంతం



గండిపేట్ (క్రైం మిర్రర్): హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ(హెచ్ఎండిఏ) ఆధ్వర్యంలో ప్రతిపాదిత మోకి లా లేఅవుట్‌కు సంబంధించిన ప్రాజెక్టు స్థలంలో ప్రీ బిడ్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి 150 మందికి పైగా భావి బిడ్డర్లు ఉత్సాహంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. హెచ్ఎండిఏ డిప్యూటీ కలెక్టర్ వై.సుదర్శన్ మోకీలా లేఅవుట్‌లో బిడ్డర్లు అడిగిన వివిధ ప్రశ్నలకు సమాధానాలు అందించారు. చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఎ.రవీందర్‌రెడ్డి లేఅవుట్ ప్రణాళికా అంశాలు, అభివృద్ధి ప్రతిపాదనలకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేశారు. ఎంఎస్‌టీసీ ప్రతినిధి సిద్ధార్ధ్ ఈ వేలం ప్రక్రియ, నమోదు విధానం, బిడ్డర్ల భాగస్వామ్య మార్గదర్శకాలను వివరించారు. హెచ్ఎండిఏ సూపరింటెండెంగ్ ఇంజనీర్ అప్పారావు స్థలంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించి పాల్గొన్న వారి సాంకేతిక సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. కేపీఎంజీ ప్రతినిధి కళ్యాణ్ మోకిలా లేఅవుట్ ప్రత్యేకతలు, ముఖ్యమైన అంశాలను వివరిస్తూ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను సమర్పించారు. ఈ పరస్పర చర్చా కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. 200 మందికి పైగా భావి బిడ్డర్లు కార్యక్రమంలో పాల్గొని, 29 అండ్ 30 జూన్న జరిగే ఈ వేలంపై విశేష ఆసక్తిని వ్యక్తం చేశారు.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.